Regd. No. M. 1118

సంపుటం 49 సంచిక 249

ఆంధ్రపత్రిక

FOUNDER DESOPHARAKA K. NAGESWARA RAO

301637

సోమవారం 25-2-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

		రు.	న.పై.
సంవత్సరం చందా	...	13	00
అర్ధ సంవత్సరం చందా	...	6	50
విడి ప్రతి	...		25

భారతి (సాహిత్య మాసపత్రిక)

సంవత్సరం చందా	...	12	00
అర్ధ సంవత్సరం చందా	...	6	00
విడి ప్రతి	...	1	00

అన్ని శుభదినములలో బహూకరించుటకు

క్రొత్త సృష్టి! అందరికీ అవసరమైనది. ఖర రు. 2-50 పోస్టేజి 85 న.పై.

లిఫ్‌కో శుభదిన ప్రేమకానుక

LIFCO, Madras-17; M. Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Mount Road, Madras-2 & Railway Stalls.

చైనాతో పాక్ ఒప్పందంపట్ల అమెరికా ఆందోళన

కాశ్మీర్‌పై కలకత్తా చర్చలు దెబ్బతినే ప్రమాదం: రాయబారికి రస్క్ హెచ్చరిక

ఉపఖండానికి చైనా ఉపద్రవాన్ని గుర్తించి తగాదా పరిష్కరించుకోవాలని హితబోధ

వాషింగ్టన్, ఫిబ్రవరి 24

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ నిన్న నిక్కడ పాకిస్తాన్ రాయబారి శ్రీ అజీజ్ అహమ్మద్‌తో కాశ్మీర్ సమస్యపై గంటసేపు సంభాషించారు.

పాక్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో చైనాతో సరిహద్దు ఒడంబడికపై సంతకం చెయ్యడం నిమిత్తం పెకింగ్ వెళ్ళదలచడంపట్ల శ్రీ రస్క్ ఆందోళన వ్యక్తపరచినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

ఒడంబడిక వివరాలు వాషింగ్టన్‌కు తెలియరాలేదు కాబట్టి షరతులు గురించిఅంతపట్టించుకోడం లేదనికూడా అభిజ్ఞవర్గాలు పేర్కొంటున్నవి. అయితే, వచ్చేనెలలోనే కాశ్మీర్ సమస్యపై భారత్-పాకిస్తాన్ చర్చలు జరుగనుండగా భుట్టో చైనాయాత్ర పెట్టుకోడాన్ని మటుకు అమెరికా విమర్శిస్తున్నది.

పాక్-చైనా ఒడంబడిక 300 మైళ్ల పొడవున కల సింకియాంగ్ రాష్ట్రానికి-పాక్ ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దుకు వర్తిస్తుంది. కాశ్మీర్‌పై చైనా పాకిస్తాన్‌లు ఒప్పందం చేసుకొంటే దాని ప్రభావం పాక్ – భారత్‌ల మధ్య జరుగబోయే చర్చలపై తప్పక పడగలదు.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి పాకిస్తాన్, భారత్‌లు సమస్త ప్రయత్నం జరపాలని అమెరికా ఘంగా అభిలషిస్తున్నట్లు శ్రీ రస్క్ పాక్ రాయబారికి స్పష్టంచేశారు

ఉభయదేశాలకు మహోపద్రవం చైనా నుంచి వున్నదని, కాశ్మీర్‌పై విభేదాలు తొలగించలేక పోయినంతకాలమూ ఉపఖండ రక్షణ మార్గానికి ఆవరోధం వుంచినట్లు అవుతుందని కూడా అమెరికా విదేశాంగమంత్రి పునరుద్ఘాటించారు.

పాక్ ప్రయోజనాలు రక్షించబడుతవట భుట్టో భరోసా

కరాచీ, ఫిబ్రవరి 23: చైనాతో సరిహద్దు ఒడంబడిక చేసుకోవడంవల్ల పాకిస్తాన్ న్యాయమైన ప్రయోజనాలు రక్షించబడుతవని పాక్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫీ. ఏ. భుట్టో రావల్పిండినుంచి రాగానే విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

త్వరలో రేపు సాయంకాలమే పెకింగ్‌కు ప్రయాణం కట్టుతున్నారు. ఫిబ్రవరి 27, 28 తేదీలలో ఒడంబడికపై సంతకం చెయ్యాలనుకొంటున్నారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని హుంజాలో 3000 చతురపు మైళ్ళు "చైనావ్రణం" అంటారా? అని ఒక విలేఖరి అడుగగా "ఒప్పందంపై సంతకాలు చేసినవెంటనే సంబంధనలు మీకే తెలుస్తవిలెద!" అని భుట్టో జవాబిచ్చారు.

ఈ ఒప్పందంవల్ల భారత్-పాక్ చర్చలకు నష్టం వాటిల్లబోదన్నారు.

"చౌ దొరను పాకిస్తాన్‌కు ఆహ్వానిస్తారా?" అని అడుగగా తనకివ్వబడిన ఆదేశాల ప్రకారం నడుచుకొంటా నన్నారు.

ఇతకుముందు రావల్పిండిలో విలేఖరులతో ముచ్చటిస్తూ భారత్ గురించినా గుర్తించక పోయినా చైనా-పాక్ సరిహద్దు ఒప్పందం అమలులోకి వచ్చేస్తున్నదన్నారు.

గుండెజబ్బుల సమస్యలు చర్చించడానికి న్యూఢిల్లీలో ఈనెల 20 నుండీ జరుగుతున్న సప్తమ అంతర్జాతీయ మహాసభకు రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నెహ్రూ హాజరైనారు.

లడక్ ప్రాంతాల్లో ఖనిజ పరిశోధన

త్వరలో సర్వే ప్రారంభం: జిల్లా ఆర్థికాభివృద్ధికి చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: లడక్‌జిల్లా ఆర్థికాభివృద్ధికి తలపెట్టిన కార్యక్రమాన్ని త్వరితగతిగా నిర్వహించటానికి వీలుగా ఆ ప్రాంతంయొక్క ఖనిజ సంపదను మరొకసారి సర్వే జరిపించేందుకు త్వరలో నన్నాళ్లు ప్రారంభం అవుతున్నాయి.

ఆ జిల్లాలో లభించే ఖనిజ సంపదను అంచనావేయటానికి గాను సమస్వాధ్యయన సంపత్తితో గూడిన నిపుణులబృందాలు 13 వేల అడుగులపై చిలుకు ఎత్తున్న ప్రాంతాల్లో పర్యటన జరుపుతారు. ఖనిజపరిశోధనమురించి కృషిచేస్తున్న జమ్మూకాశ్మీర్ సంస్థ ఒకటి శ్రీనగర్‌లో ఒక పారిశ్రామిక ఇంజనీర్ ఆధ్వర్యంలో ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని నెలకొల్పుతున్నది.

లడక్‌కు మిగతా కాశ్మీర్ ప్రాంతానికిమధ్య రోడ్డు నిర్మటంతో ఆ ప్రాంతంయొక్క ఆర్థికాభివృద్ధి యిప్పుడు మలుపు కావటం వల్ల యీ చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలో వ్యవసాయ కార్యక్రమాలుగూడా ఉద్ధృతంగా కొనసాగుతున్నాయి.

లండన్, ఫిబ్రవరి 23: బ్రిటిష్ కార్మిక పక్షం ఉపనాయకుడుగా శ్రీ జార్జిబ్రౌన్ నియమితులైనారు.

త్వరలోనే జిల్లా కొక స్త్రీల కళాశాల

మంత్రి అప్పారావు సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 24: అనతికాలంలో రాష్ట్రంలోని 20 జిల్లాల్లో ప్రతి జిల్లాకు స్త్రీల కళాశాల ఏర్పడవచ్చని నిన్న సాయంత్రం ఇక్కడ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు వెల్లడించారు. బాలికలు దూరము వెళ్లడము కష్టము గనుక ఈ అభివృద్ధి వాంఛనీయమని మంత్రి అన్నారు.

శ్రీ అప్పారావు రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి స్త్రీల కళాశాల వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకపూర్వము తెలంగాణాలో ఎక్కువ పాఠశాలలు వుండేవిగావని, ఇప్పుడు పరిస్థితిమారి పాఠశాలలు కళాశాలలు ఎక్కువగా ప్రారంభమవుతున్నాయని అన్నారు.

సాంకేతిక, శాస్త్ర విద్యను ప్రోత్సహించుట ప్రభుత్వ విధానమని చెప్పారు.

తెలంగాణాలో విద్యకు సుస్థిరమైన స్థానము కల్పించుటకు రాజా బహదూర్ వెంకట్రామారెడ్డి, శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగార్ల కృషిని మంత్రి అభినందించారు.

కళాశాల ప్రిన్సిపాల్ కుమారి జి. పి. ఇందిర నివేదికలో కళాశాలలో 900 ఉన్నత పాఠశాలలో 2300 లు విద్యార్థులు వున్నట్లు తెలియజేశారు. బంగారు పతకాలు బడులుగా ప్రతిభా పత్రాలు ఇస్తున్నట్లు, జాతీయ రక్షణనిధికి 8 మంది విద్యార్థినులు బంగారం నగలు; రు. 1000 లు ఇచ్చినట్లు తెలియజేశారు.

రివిన్యూ ఇన్‌స్పెక్టరుపై మునసబు దౌర్జన్యం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 23: లాండ్ రివిన్యూ వసూలు, ప్రభుత్వ ద్రవ్యాపహరణ గూర్చి వాగ్మూలమును సమోదు చేస్తూ వుండగా దొంతల కోదూరు మునసబు ప్రసగడ వెంకటభీమారావు తనపై చేయిచేసుకున్నట్లు చీపురుపల్లి తాలూకా, ఏ చర్ల రివిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ పులిటి విజయభూషణ్ రివిన్యూ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తున్నది.

భారతదేశ సంపద అమూల్యమైనది వృథా చేయవద్దు

ఒర్కాలో బ్యాంకులు ఆర్జిస్తున్న లాభాలే జాతీయీకరణకు ముఖ్యకారణం

ప్రభుత్వ అధికారప్రకటన: జనరల్ మేనేజర్లుగా సైనిక నౌకాబలాధికార్ల నియామకం: ఖాతాదార్లకు హామీ

రంగూన్, ఫిబ్రవరి 24:

బ్యాంకులను జాతీయంచేయడంద్వారా, దేశంలో సోషలిస్టు ఆర్థికవ్యవస్థ నిర్మాణానికి గట్టిపునాది వేయడమైందని బర్మాప్రభుత్వం గతరాత్రి ప్రకటించింది.

"దేశ ఆర్థికవ్యవస్థలో బ్యాంకులు చాలా కీలకమైన స్థానంలో ఉన్నవని, ఈ బ్యాంకులు ఆర్జించినలాభం, వాటి పెట్టుబడి మొత్తంలో నూటికి 43 వంతు లున్నది. ఇంత పెద్దవ్యాపారం ప్రైవేటువర్తకులచేతులలో ఉండటం మంచిది కాదు" అని ఈ ప్రకటనలో ప్రభుత్వం పేర్కొన్నది.

దేశంలోగల ఉత్పత్తిలో యాడోవంతు ఉత్పత్తిని బ్యాంకులు అదుపుచేయగల స్థితిలో ఉన్నట్లుకూడా ఈ ప్రకటనలో వివరించింది.

జాతీయంచేయబడిన బ్యాంకులకు కొత్తగా నియమించిన జనరల్ మేనేజర్ల పేర్లను గూడా ప్రభుత్వం ప్రకటించింది. వీరిలో ఎక్కువమంది సైనిక, నౌకాదళాల అధికార్లు. వీరికి సహాయంగా సివిల్‌శాఖలకు చెందిన అధికార్లను నియమించారు.

ఈ బ్యాంకులలో ఇన్నాళ్ళు పనిచేస్తున్న ఉద్యోగులకు, ఉద్యగాలు పోవని, వారి ఉన్నోగ నియమాలలో కూడా ఎలాంటిమార్పువుండదని, పెన్షన్, గ్రాట్యుటీ పొందుతున్న వారికి అవి ఎప్పటివలె అందుతాయని ప్రభుత్వం మరో ప్రకటనలో హామీ ఇచ్చింది.

బ్యాంకుల ఖాతాదార్లు, మామూలుగానే బ్యాంకులలో డబ్బుపేనుకోవడం, తీసుకోడం సాగించవచ్చునని, అప్పులు, విదేశీద్రవ్యం పొందవచ్చని, విలువైన వస్తువులను బ్యాంకులలో భద్రంగా దాచుకోవచ్చనికూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది.

వాటాలను హామీచేయడం, జాతీయంచేసిన బ్యాంకులకు సత్వరపరిహారం చెల్లించు మూడు నెలల్లో పూర్తి అవుతుంది. బ్యాంకుల అప్పు అప్పులపరిస్థితి పరిశీలించడానికి ప్రత్యేకంగా ఒకసంఘాన్ని నియమించినట్లుకూడా ప్రభుత్వం ఈ ప్రకటనలో తెలిపింది.

ఏ దేశాల బ్యాంకులను జాతీయం చేయడమైందో ఆ దేశాల రాయబారులను నిన్న విదేశాంగశాఖ కార్యాలయానికి పిలిపించి, బ్యాంకుల జాతీయం కరణ సంకల్పాన్ని వారి కెరుక ఎరిచింది.

ఇలా జాతీయం చేయబడిన భారతబ్యాంకులలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్‌సీస్‌బ్యాంక్, యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ (మోర్మిన్, మాండలేలోని ఈ బ్యాంకు శాఖలనువో), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నవి.

ఓవర్‌సీస్ చైనా బ్యాంకింగ్ కార్పొరేషన్, బ్యాంక్ ఆఫ్ చైనాలుకూడా జాతీయం చేయబడినాయి అలాగే బర్మా ఆర్థికాభివృద్ధిసంస్థ నడుపుతున్న ఎగుమతి, దిగుమతుల బ్యాంకు, ఆసియాబ్యాంక్‌కూడా ప్రభుత్వంపరమైనాయి.

బ్యాంకుల జాతీయీకరణ పిర్యాదుల్లేని చాలా సామ్యంగా జరిగాయి. సైనికాధికారులు బ్యాంకులలో ప్రవేశించి, "మీ బ్యాంకు అన్నీ నేటిలో జాతీయమైనాయ"ని బ్యాంక్ మేనేజిమెంట్లకు మర్యాదగా తెలియపరచి, ఖాతా పుస్తకాలన్నీ తమవశం చేయాలనీ అడిగారు చిన్న ఆఫీసర్లు, ఇంటికి పోవచ్చున్నారు. సీనియర్ ఉద్యోగులు మాత్రం బ్యాంక్‌లలో ఉన్నారు.

ఖాతా పుస్తకాలను సైనికాధికార్లు తనిఖీ చేసి పుస్తకాలకు అడ్డంగా ఎర్రగీతలు గీసి బ్యాంక్ మేనేజర్లను సంతకాలు పెట్టమనే కోరారు. తరువాత ఆ పుస్తకాలను సైనికాధికార్లు యూనియన్ బ్యాంకుకు తీసుకొని వెళ్లారు. ఆ బ్యాంక్, జాతీయీకరణ సంఘం ప్రధాన కార్యాలయంగా మారబడింది. ప్రైవేటు బ్యాంకులను వశపరచుకోవడం విన్న అర్ధరాత్రి పూర్తిఅయింది. ఇవాళ కూడ కొంతసేపు సాగుతోంది.

సైనిక, పోలీస్ సిబ్బంది బ్యాంక్‌ల వద్ద ఇంకా కాపలా కాస్తున్నారు.

రేపటినుంచి బ్యాంకులు మామూలుగా వ్యాపారం ప్రారంభిస్తాయని తెలుస్తోంది.

(తరువాత చూడవ పేజీలో)

భారత విమానబల అపసరాల కామన్వెల్తు వైమానిక ప్రవీణుల పరిశీలన పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: చైనా దురాక్రమణదృష్ట్యా భారత వైమానిక రక్షణావసరాలను పరిశీలించిన అమెరికా కామన్వెల్తు వైమానిక బృందం నేటి రాత్రి లండన్ వెళ్తున్నది. ఈ బృందం భారత్‌లో సుమారు 3 వారాలు ఉన్నది.

బృందంలో అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వైమానిక నిపుణులు ఉన్నారు. బృందంలోని సభ్యులు ఎవరిదేశాలకు వారు వెళ్లేముందర లండన్‌లో నివేదికను రచిస్తారు.

ఈ బృందం భారత విమానాశ్రయాలను అచట ప్రస్తుతం ఉన్న సదుపాయాలను పరిశీలించింది. విమానాల ఆధునికీకరణ, కమ్యూనికేషన్ సదుపాయాల అభివృద్ధికి భారత అవసరాలను అంచనా కట్టటానికి వారు భారత విమానదళం సాంకేతిక నిపుణులతో మంతనాలు జరిపారు.

నేడు సభ్యులు రక్షణమంత్రి శ్రీ వై. బి. చవన్‌ను కలుసుకున్నారు. రక్షణశాఖ కార్యదర్శి శ్రీ పి.వి.ఆర్. రావుతో కలిసి భోజనంచేశారు నిన్న వారు విదేశాంగ కార్యదర్శి, రక్షణ కార్యదర్శులను కలుసుకున్నారు.

తిరుపతి దేవస్థానం వ్యవహారాలు

అవినీతి నిరోధమునకు అసిస్టెంటు కమిషనర్ నియామకం

హైదరాబాద్, ఫిబ్రవరి 23: తిరుపతి తిరుమలదేవస్థానములో అవినీతిని, దుర్వినియోగమును నిరోధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిరుపతిలో ఒక సంవత్సరంపాటు ధర్మదాయశాఖ అసిస్టెంటు కమిషనర్‌ను నియమించినట్లు తెలుస్తున్నది.

ఈ ఉద్యోగికి సహాయంగా ఇద్దరు అప్పర్ డివిజన్ గుమాస్తాలు, ఒక టైపిస్టు వుంటారు.

హుండీనుండి వస్తువులు, నగదు తస్కరిస్తున్నట్లు, రసదాదాశాఖ పరిపాలన సక్రమంగా లేనట్లు ఫిర్యాదులు విన్నవి ఫలితముగా ఈ నియామకములు జరిగినట్లు తెలుస్తున్నది.

దేవస్థానము పుస్తకోద్యోగులు కొందరిని సస్పెన్షన్‌లో వుంచినట్లు ధృవపడని వార్త ద్వారా తెలుస్తున్నది.

యాత్రికులకు రూపాయలు

బొంబాయి, ఫిబ్రవరి 23: భారతదేశానికి వస్తున్న, లేక భారతదేశం నుంచి వెడుతున్న యాత్రికులకు రూపాయలు సమకూర్చడం నిషయమై వున్న నిబంధనల్లను ఉపసంహరిస్తూ రిజర్వుబ్యాంకు నేడు ఒక ప్రకటన చేసింది

ఉపసంహారం వెంటనే అమలులోకి వస్తున్నది.

సదీజలాల తగవుపై రాజీ పరిష్కారం

ఆంధ్ర, మైసూర్ ముఖ్యమంత్రులు అంగీకారానికి వచ్చినట్లు వార్తలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

కృష్ణా-గోదావరీజలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్, మైసూరు ముఖ్యమంత్రులు ఉభయులకు ఆమోదయోగ్యమైన ఒక పరిష్కారమార్గాన్ని సాధ్యమైనంతత్వరలో ప్రతిపాదించటానికి లాంఛనంగా ఒక అంగీకారానికివచ్చినట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో న్యాయమైన ఒక సూత్రాన్ని రూపొందించేందుకు కేంద్రప్రభుత్వం అవతలప్రయత్నాలు సాగిస్తూనేవుంది.

కొద్దిరోజుల క్రిందట న్యూఢిల్లీలో మైసూర్‌పార్లమెంటుసభ్యుడైన శ్రీ శ్రీరామరెడ్డి నివాసంవద్ద శ్రీయుతులు సంజీవరెడ్డి నిజలింగప్ప కలుసుకున్నప్పుడు యీ సమస్యను చర్చించి ఒక సమాధానానికి వచ్చినట్లు తెలియవచ్చింది. ఆ తరువాత ఈ ఉభయులు ఆంధ్ర, మైసూర్‌లనుంచి యిద్దరేసి చొప్పున సభ్యులతో గూడిన ఒక పార్లమెంటు బృందాన్ని సియిమించి సమరసమైన ఒక ప్రతిపాదనను రూపొందించే పనిని అప్పగించారు. ఈ బృందం తీవ్రంగా పనిచేయటానికి అప్పుడే పూనుకున్నది.

లోగడ. మదరస్, హైదరాబాద్ రాష్ట్రాలు, తుంగభద్ర జలాలపై అతి శీఘ్రంగా ఒక అంగీకారానికి ఏ విధంగా వచ్చాయో అదే పద్ధతిలో కృష్ణా, గోదావరీ జలాల పంపిణీపై గూడా ఒక పరిష్కారం కుదరక పోవటానికి అవకాశంలేక పోలేదని శ్రీసంజీవరెడ్డి మైసూరు పార్లమెంటు సభ్యుల గోష్ఠిలో చెప్పినట్లు తెలుస్తున్నది. ఈ అభిప్రాయాన్ని శ్రీ నిజలింగప్పగూడా పూర్తిగా బలపరిచారని తెలిసింది.

మైసూర్ పార్లమెంటుసభ్యులు శ్రీరామరెడ్డి, శ్రీ గురుపాదస్వామి, మైసూర్ సమస్యలపై ముఖ్యంగా బెంగుళూర్ నీటి సమస్యలు, రైలుమార్గాలు మొదలైనవాటిని గురించి ఒక నివేదిక తయారు చేస్తున్నారు. ఈ నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించాలని వివిధ పార్టీలకు చెందిన మైసూర్ సభ్యులు నేడిక్కడ సమావేశమై నిర్ణయించారు.

రాజ్య విస్తరణ కాంక్ష భారత్‌పై పాక్ మంత్రి అభాండం

కొలంబో, ఫిబ్రవరి 24: భారత్‌కు రాజ్య విస్తరణ ఉద్దేశ్యాలున్నవని పాక్ వాణిజ్య మంత్రి వహీదుజ్జమాన్ స్థానిక వార్తా పత్రిక "సండే అబ్జర్వర్" ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో ఒక అసత్యారోపణ చేశారు.

"భారత ఉద్దేశ్యాలను శంకించడానికి తగిన కారణం పాకిస్తాన్‌కు కన్పిస్తున్నది. పాశ్చాత్య రాజ్యాలిచ్చే ఆయుధ సహాయం భారతదేశం పాకిస్తాన్‌పై ప్రయోగించవచ్చు" అన్నారాయన.

భారత్‌కిచ్చే ఆయుధాలు పాకిస్తాన్‌పై ప్రయోగించబడవని బ్రిటన్ అమెరికాలు హామీ ఇచ్చాయిగదా అనగా ఆ హామీ అమలవుతుందన్న హామీ ఇచ్చేదెవరు అని ఆయన ఎదురు ప్రశ్నించారు.

కాశ్మీర్ చర్చల సందర్భంలో పాకిస్తాన్‌ను ఒప్పించడానికి, పాశ్చాత్యరాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయా? అని అడగ్గా, అలాంటిదే ఉంటే, చర్చలు భగ్నమవుతాయి. మమ్మల్నెవరూ బలవంతపెట్టే ఆస్కారంలేదు. మా విధానమేమిటో సర్వ ప్రపంచానికి తెలుసు. కాశ్మీర్‌లో జనవాక్యం స్వీకరించాలన్నది మా ప్రధాన సిద్ధాంతం. దాన్ని వదలుకునేది లేదు" అని ఆయన జవాబిచ్చారు.

చైనా-పాకిస్తాన్ సంబంధాల విషయం ముచ్చటిస్తూ ఈ రెండు దేశాల సంబంధాలు అభివృద్ధి అయ్యాయి. అయితే ఇందుకు చైనా భారతదేశాలమధ్య తగాదా రావడమే కారణమనుకోవడం పొరపాటు అన్నారాయన.

"పాకిస్తాన్ సైనికకూటాలనుండి బయటరాదు. ఈ కూటాలు, కేవలం ఆత్మరక్షణకు ఉపయోగపడేవి. అయితే ఈ సైనిక సంగంలోలాంగా వివిధ దేశాలపట్ల మా స్వతంత్ర విధానం మారాల్సిన పనిలేదు. ప్రతిఒక్కరితోనూ స్నేహంగా ఉండాలని మా అభిలాష. సైనిక సంఘాలు దురాక్రమణకు కాదు" అని వివరించారు.

కాంగో ప్రధాని హత్యకు ప్రయత్నం

లియోపోల్డ్‌విల్లి, ఫిబ్రవరి 23: కాంగోరిపబ్లిక్ ప్రధాని శ్రీ అదౌలాను హత్యచేయడానికి ఎంజబెత్‌విల్లిలో ఒకకుట్రగా పోలీసు అధికారి ప్రయత్నించాడని ఒక కుట్రగా యువకుడు ఇందుకు తోడ్పడ్డాడని కాటంగోరి పత్రికా విలేఖరులు నేడిక్కడ తెలియజేశారు. సిరుకుట్రనుంచి తరిగిసివచ్చారు. కాంగో ప్రతినిధి మంత్రిగావుండిన జోసెఫ్ ఇలియో చేసిన విందు సందర్భంలో ఇది జరిగిందట. ఆ ఇద్దరు విందుకురాగా ప్రమేయకారులు అదేగదిలో పరిపోవాలని సూచారు. కాని సైనికులు వాళ్లను అడ్డుకున్నారు. నాలుగు రివాల్వర్ పేలింది. ఇద్దరినీ ఇప్పు లియోపోల్డ్‌విల్లికి సంపిస్తారని ప్రభుత్వానుకూల పత్రిక "లె – ప్రోగ్రెస్" వ్రాసింది.

ఊరపందుల సమస్య

బాధపడ్డించకుండా చంపాలని బోర్డు సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 రోజు రెండు లిగే కుక్కల సంఖ్యను తగ్గించడానికి వలికి బాధ కల్గించకుండా చంపాలని జంతుసంక్షేమ సంఘం సూచించింది.

సంఘం వార్షిక సమావేశం నిన్న జరిగింది. (గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వీధి కుక్కల సమస్యను పరిష్కరించడానికి తగినంత డబ్బు కేటాయింపు కావటం అవసరమని సభ్యులు భావించారు. వాటికి సంతానం కలుగకుండా నిరోధించే ఒక సమూహ కార్యక్రమాన్ని నిర్వహించవచ్చునని కూడా సభ్యులు సూచించారు. పోలీసులు, జంతుహింసను నిరోధించే సంఘంయొక్క సామర్థ్యాభివృద్ధికి రీసర్వేసిన చర్యలను సభ్యులు పరిశీలించారు.

మలయాపై ఇండోనీషియా దండయాత్రకు సాహసిస్తే...

అన్నిరాజ్యాల సహాయాన్ని అర్థిస్తామని ప్రధానమంత్రి శ్రీ టుంకూ హెచ్చరిక

కౌలాలంపూరు, ఫిబ్రవరి 24:

మలయాపై ఇండోనీషియా గనుక దాడిచేస్తే, తమతో రక్షణ వప్పందాలు గల దేశాలనుంచేగాక తమపట్ల సానుభూతి చూపే దేశాలనుంచి కూడా సహాయం తీసుకోగలమని మలయా ప్రధాని శ్రీ తుంకు అబ్దుల్ రహిమాన్ గత రాత్రి ఇండోనీషియా నుద్దేశించి ఒక హెచ్చరిక చేశారు.

దీని అర్థం బ్రిటన్-మలయాల రక్షణ వప్పందాన్నిగాక ఆగ్నేయాసియా రక్షణవ్యవస్థ దేశాలను కూడా సహాయానికి రమ్మని మలయా కోరగలదని పరిశీలకులు చెపుతున్నారు.

పశ్చిమ ఇరియన్ సంపాదించాక ఇకమలయాను పోటు పొడుద్దామని ఇటు తిరిగింది. ఏమయినా మలయాసియామాత్రం ఈ ఏడాది ఆగస్టువాటికి అవతరించి తీరుతుంది. రెండు దేశాలమధ్య యుద్ధమే వస్తే అది 1941 లో జపాన్ దాడి సందర్భంలోకంటె ఎక్కువగా మలయన్లు అవస్థలు అనుభవించారని. ఎవరిలోనయినా పోట్లాటకి దిగాలని సరదావుంటే అందుకు తగ్గవాళ్ళతో ఇండోనీషియా తలపడాలి. మలయాను అంత తేలికగా అణచివేయలేరు. మలయా లేవులను డచ్‌వారు వాడుకోకుండా ఇండోనీషియాకు అందగా మేము ఒకప్పుడు నిలిచాం. అందుకు ఆదేశం చూపే కృతజ్ఞత ఇదేనా!" అని ప్రశ్నించారు.

భారత్‌కు రష్యా ఇచ్చేది 12 మిగ్ విమానాలు మాత్రమే

టాస్ వివరణ: భారీగా యుద్ధసామాగ్రి సరఫరా చేస్తోందన్న విదేశీపత్రికావార్తల ఖండన

మాస్కో, ఫిబ్రవరి 24:— భారత్‌కు సోవియెట్ రష్యా "పెద్దపెట్టునయుద్ధసామాగ్రి అందజేస్తు"న్నట్లు కొన్ని విదేశీపత్రికలు ప్రకటించిన వార్తలను పురస్కరించుకొని "అసలు విషయాలను నుస్పష్టంచేస్తూ" సోవియెట్ అధికార వార్తాసంస్థ "టాస్" నిన్న ఒక ప్రకటనచేసింది.

"టాస్" ప్రకటనలో ఇలా కలదు:

నిజానికి రష్యా భారత్‌కు చెయ్యగల సహాయం వివరమిది. సాంకేతిక సహకారానికై జరిగిన ఒప్పందికల పరిధిలో యుద్ధవిమానాల కర్మాగార నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయడంలోను, వాటిని అమలుజరపడంలోను భారత్‌కు రష్యా సహకరిస్తుంది.

12 మిగ్–21 రకాన్నే సరఫరా చేయడమేకాక కొన్ని ఒప్పందికలో షరతులు కలవు. వీటిలో ఆరు ఈ సంవత్సరంలోనే యిస్తారు. తక్కినవి 1964 లో సమకూర్చుతారు.

"నిజమిది అయితే కొన్ని విదేశపత్రికలు కట్టుకథలు ప్రచురించినవి. పరిధి రాజ్యాల మధ్య సంబంధాలను కలుషితం చెయ్యడం, అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గింపునకు జరుగుతున్న కృషికి అడ్డంకట్టడం వీటి లక్ష్యం."

ఆరు విమానాల చేరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:— సోవియెట్ రష్యానుంచి భారత్‌కు మిగ్–21 టైప్ విమానాలు లోగడ నెల్లతియిన్నట్లు నాలుగుకాక ఆరు చేరినట్లు రూఢిగా తెలియవచ్చింది.

భారతదేశంలోనే మిగ్‌ల తయారీకి వాటిని నడపడంలో భారతీయులకు శిక్షణ యివ్వడానికి విమానాల సప్లయికి ముడిపెట్టి జరిగింది.

మిగ్‌లతో పాటు గగనరాకెట్‌లు కూడా భారత్‌లో ఉత్పత్తి చేసేందుకు సోవియెట్ ప్రభుత్వంతో చేసుకొన్న ఒప్పందికలో ఇమిడి వున్నవని. రాకెట్ల తోడనివి విడిగా భారత్ అభ్యర్థించవలసి లేదు; ఇస్తామని రష్యా చెప్పనూ లేదు.

మార్షల్ మలినోవ్స్కీ భారత్ సందర్శన ఆహ్వానాన్ని ఆమోదించారు. అయితే ఆయన జకార్తా వెడుతున్నప్పుడు కాని, అట్నుంచి తిరిగి వస్తున్నప్పుడు కాని ఢిల్లీలో ఆగే సూచనలు లేవు.

ప్రస్తుతం ఏప్రిల్‌లో కంబోడియా వెళ్లే టప్పుడు భారత్ సందర్శిస్తారోలేదో ఖచ్చితంగా తెలియదు. పెకింగ్, ఢిల్లీలలో దేనిమీదుగా కంబోడియాకు వెళ్లడానికి ఆయన యించుకొంటారో అత్రంగా చూడవలసి వున్నది.

తొలి రాష్ట్రపతి ఎన్నికలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: నేటివరకు రక్షణనిధికి కేంద్ర భాగాలు అందిన విరాళాలు రు 45.28 కోట్లు. ఇందులో రు 27.06 లక్షలు బ్రిటన్‌నుండి. రు 40.92 లక్షలు ఇతర దేశాలనుండి వచ్చాయి:

హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ, ఆవడి (మద్రాసు)

దేశరక్షణ అమాత్య శాఖ

ఈ దిగువ తెలిపిన ఖాళీలకు నిర్ణీత ఫారములలో భారత పౌరులు, పాకిస్తాన్‌నుండి ఎలా వచ్చి భారతదేశమందు శాశ్వతముగా జీవించదలచిన ప్రజలు, సిక్కిం మరియు పాండిచేరి రాష్ట్రవాసులు, నేపాల్ ప్రజలు లేక తేదీ 1-1-62 నకు ముందుగా భారతదేశమునకు వచ్చిన టిబెట్ ప్రజలవద్దనుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దరఖాస్తులు జనరల్ మేనేజర్, హెవీ వెహికల్స్ ప్రాజెక్టు, దేశ రక్షణ అమాత్యశాఖ, న్యూఢిల్లీ వారినుండి పొందవచ్చును. అన్నిఉద్యోగములకు 1-3-63 తేదీనాటికి పొచ్చు వయోపరిమితి 35 సం॥లు షెడ్యూల్డు కులము/తెగల అభ్యర్థులకు 5 సం. వరకు సడలింపు గలదు. అన్ని విషయములు సమముగా వున్నను షెడ్యూల్డుకులము/తెగల అభ్యర్థులు మరియు ఎంప్లాయిమెంటు ఎక్స్ ఛేంజీల ద్వారా వచ్చిన వారికి ప్రాధాన్యత యివ్వబడును.

టెక్నికల్ ఖాళీలు

ముగ్గురు ఫోర్‌మెన్ : జీతం: రు. 450-25-575-ఇఎ-25-650. (హెవీ మెషిన్ షాప్ 1, టూల్ రూం 1, జిగ్ & టూల్ డిజైన్ 1). అర్హత & అనుభవము : మెకానికల్ యింజనీరింగులో డిప్లమా గల్గి పాటు 5 సం॥ అనుభవము లేక యింజనీరింగులో గుర్తించిన డిప్లమా పాలి 7 సం॥ అనుభవం కలిగివుండవలెను లేక సైన్సులో ఇంటర్మీడియట్ పాసయి మరియు గుర్తించిన అప్రెంటిస్‌షిప్ & 7 సం॥ అనుభవం వుండవలెను. షాప్ ఫ్లోర్ అనుభవం ప్రధానం. (i) హెవీ మెషిన్ షాప్: పెద్ద స్టీలు గ్ హారిజాంటల్ బోరింగ్, వర్టికల్ టర్నింగ్ మరియు బోరింగ్ మిల్స్, స్లేన్ మిల్లర్లు మరియు అవిధమైన మెషిన్లయందు పనిచేయుటలో అనుభవముండవలెను. జాబ్ సెట్టింగ్, సీడ్సు మరియు ఫీడ్సు, పనిముట్లు కట్టింగులలో అనుభవ ముండవలెను. (ii) లైట్ మెషినిస్ట్: టర్నెట్సు మరియు ఆటోమేట్స్, సెంటర్ టర్నింగ్, గ్రైండింగ్, ప్రొడక్షన్ మిల్లింగ్, గియర్ కట్టింగ్, హాబింగ్ మరియు గియర్ గ్రైనింగ్ మెషిన్‌లో పనిచేయులకు తెలిసియుండవలెను. ఈ మిషనులకు జాబ్ సెట్టింగు మరియు స్పీడ్సు, ఫీడ్సులో పని చేయుటకు తెలిసివుండవలెను. (iii) టూల్‌రూం: జిగ్ బోర్స్, లైట్ (గెండర్), ఫిటికల్ ప్రొఫైల్ గ్రైన్‌డింగ్ మిషన్లపంటి టూల్‌రూం మెషినరీల పనులలో అనుభవముండవలెను. టూల్ మేకింగ్, స్ట్రెయిట్‌నెస్ ఆఫ్ జిగ్స్ మరియు ఫిక్చర్స్, స్ట్రెయిట్‌నెస్‌గాజస్ తయారుచేయుటకు తెలిసి తీరుండుట అవశ్యము. (iv) ప్లేట్ ఫేబ్రికేషన్స్: ప్రాసెసింగ్ మరియు వెల్డింగ్ టెక్నిక్స్ ట్రీటెడ్, హైటెన్ సిల్‌అలాయ్ తీర్పుల్లో అనుభవముండవలెను. మల్టి హెడ్ రేడియల్ డ్రిల్ ప్రొఫైల్ ప్లేన్ కట్టింగ్ పరికరము, స్టడ్ వెల్డింగ్ పరికరము, కాపీ మిల్లింగ్ మెషిన్లు, ప్లేట్ షీయర్స్, హైడ్రాలిక్ మరియు మెకానికల్ ప్రెస్సులలో పని చేయు తెలిసియుండవలెను. (v) షీట్ మెటల్ షాప్: జనరల్ షీట్ మెటల్ పనిలో అనుభవము పొంది గుల్లి టైప్ షీయర్సు, ప్రెస్ బ్రేకులు, స్పైన్ బెండింగ్ మెషన్లలో పనిచేయులకు స్పెషియల్యుండవలెను. వెల్డింగు, బ్రేసింగ్, మరియు సోల్డరింగు టెక్నిక్యూసులలో తప్పక అనుభవముండవలెను. (vi) మెటీరియల్ స్లేనింగ్: డ్రాయింగుకైన సామగ్రులు, ఇంజనీరింగ్ సామగ్రులు, వాటి నాణ్యత, దేశమందు లభించు విషయమందు అనుభవ ముండవలెను. (vii) మెటీరియల్ ప్రాసెసింగ్: ఇంజనీరింగ్ సామగ్రులు, వాటి తరగతులు, తగినటువంటి స్టోరేజి విషయములు తెలిసియుండవలెను. ఇంజనీరింగ్ స్టోర్సు తనఖీ చేయుటకు తెలిసియుండవలెను. (viii) జిగ్ & టూల్ డిజైన్: ఇంజనీరింగ్ ఫ్యాక్టరీలో జిగ్సు, పరికరములు, ఫిక్చర్సు డిజైను తయారు చేయుటలో అనుభవముండవలెను. హెవీ ప్రెస్సులకు డిజైనులు, మరియు డ్రాప్ స్టాంపులు విషయము తెలిసియుండవలెను. (ix) మెటలర్జికల్ లేబరేటరీ:- మెటలర్జికల్ టెస్టింగ్, పెరోస్ మరియు నాన్‌పెరోస్ లోహములలో అనుభవముండవలెను. హీట్ ట్రీట్‌మెంట్ ప్రాసెస్ బాగుగా తెలిసినవాడై, అలాయ్‌ఉక్కు, కాస్టింగ్సు, టూల్సు, ఫిజికల్, కెమికల్, మెటలర్జికల్ పరీక్షలు చేయగల్గివుండవలెను. (x) మెకానికల్ మెయింటెనెన్సు: ఇన్‌స్పెక్షన్, ఎలెక్షన్, టెస్టింగ్ మరియు కమిషనింగ్ అయిన పనిముట్లు, ఫర్నేసెస్, కంప్రెసర్లు, మరియు న్యూమెటిక్ పరికరముల అనుభవముండవలెను. (xi) ప్రొడక్షన్ ప్లేనింగ్: ప్రాసెస్ షెడ్యూలింగ్, రేట్ ఫిక్సింగ్, పరికరముల అంచనాలలో అనుభవము. వాణ్యత కంట్రోలు, మరియు మానవ సంబంధములనుగూర్చి తెలిసినచో అదనపు అర్హత అగును.

అసిస్టెంట్ ఫోర్‌మెన్లు, ఏడుగురు: జీతం: రు. 370-20-450-25-500 (హెవీ మెషిన్ షాప్ 1, లైట్ మెషిన్ షాప్ 1, టూల్ రూం 2, షీట్‌మెటల్ షాప్ 1, మెటీరియల్ ప్లేనింగ్ 1, జిగ్ & టూల్ డిజైన్ 1) అర్హత మరియు అనుభవము : ఫోర్‌మెన్‌కుగల అర్హతలేకాని డిగ్రీ గల వారికి 3 సం., డిప్లమా గలవారికి 5 సం. కనీస అప్రెంటీసు అనుభవముండవలెను.

చార్జ్‌మెన్ (గ్రేడ్ I - నలుగురు: జీతం: రు. 335-15-485(హెవీ మెషిన్‌షాప్ 1, లైట్ మెషిన్ షాప్ 1, ప్రెసిషనింగ్ పరికరములు 1, జిగ్ & టూల్ డిజైన్ 1). అర్హత & అనుభవము : ఫోర్‌మెన్‌కుగల అర్హత లేక వాని డిగ్రీ & డిప్లమాగలవారికి 2 సం॥ అనుభవము, అప్రెంటీలకు 4 సం. అనుభవము వుండవలెను.

చార్జ్‌మెన్ (గ్రేడ్ II- ఏడుగురు : జీతం: రు. 250-10-290-15-380 (హెవీ మెషిన్ షాప్ 2, టూల్ రూం 2, ప్లేనింగ్ మెటీరియల్ 1, మెకానికల్ మెయింటెనన్స్ 1, మెటలర్జికల్ లేబరేటరీ 1). అర్హత & అనుభవము : మెకానికల్ ఇంజనీరింగ్ డిప్లమాలో 2—3 సం॥ అనుభవం లేక సైన్సులో ఇంటర్మీడియట్‌తో గుర్తించిన 2—3 సం॥ముల అప్రెంటిస్‌షిప్ పొందివుండవలెను.

సూపర్ వైజరు 'ఎ' గ్రేడ్ - పదిమంది: జీతం: రు. 205-7-240-8-280. (ప్రొడక్షన్ ప్లానింగ్ 4, మెకానికల్ మెయింటెనెన్స్ 1, హెవీ మెషినిస్టు 2, ప్లేట్ ఫేబ్రికేషన్ 1, షీట్ మెటల్ షాప్ 1, మెటీరియల్ ప్రొవిషనింగ్ 1) అర్హత మరియు అనుభవము : మెకానికల్ ఇంజనీరింగులో డిప్లమా లేక సైన్సులో ఇంటర్మీడియట్, 2—3 సం. గుర్తించిన అప్రెంటిస్ అనుభవం.

సూపర్ వైజర్లు 'బి' గ్రేడ్ పద్నాలుగు మంది: డిప్లమా గలవారికి జీతము: రు. 175-6-205-7-240. ఇతరులకు రు. 150-5-175-6-205—ఇ బి—7-240. (సైన్సు తెలిసిన విధముగా అన్ని సమము.) అర్హత మరియు అనుభవము : మెకానికల్ ఇంజనీరింగులో డిప్లమా లేక మెట్రిక్యులేటు ప్యాసయి ఆయా వృత్తులయందు 5 సం॥ అనుభవముండవలెను.

నాన్-టెక్నికల్ ఖాళీలు

అసిస్టెంటు ఫోర్మెన్‌లు ముగ్గురు—జీతం రు. 370-20-450. (పర్చేజ్‌వార్డన్ 1, కార్మిక సంక్షేమము 1, యార్డ్ అండ్ ఎస్టేట్ 1) అర్హత & అనుభవము : గుర్తించబడిన యూనివర్శిటీనుండి పట్టభద్రుడైన డిగ్రీ లేక దానికి సమానమైనది. (i) హౌస్టల్ వార్డెన్: కనీసం 3 సంవత్సరాలు ఒక సంస్థలో జనుభవముగల్గిన హాస్టల్‌నందు వార్డెన్/హౌస్ మాస్టర్‌గా పని చేసిన అనుభవము. హాస్టల్ భోజన సదుపాయములు సమర్పియుయందు, యోగ్యతలు చేయుటయందు సంపూర్ణ పరిజ్ఞానము వుండవలెను. మరియు ఆటలు, వ్యాయామ శిక్షణ ఉరగతులు నడుపుటయందు కూడా నేర్పు వుండవలెను. మాజీ సైనికోద్యోగులు, మాజీ పోలీసు ఆఫీసర్లుకు ప్రత్యేకత యీయబడును. (ii) కార్మిక సంక్షేమము : అధికంగా కార్మికుల గల పారిశ్రామిక సంస్థలో కార్మిక సంక్షేమమునందు కనీసము 3 యేండ్ల అనుభవము మరియు సాంఘిక, నిర్వహణ కార్యములందు మంచి ప్రవేశము వుండవలెను. సోషల్ సైన్సు డిప్లమా/లేక ఇండస్ట్రియల్ రిలేషన్సు డిప్లమా వున్నచో ముందు గమనింపబడును. (iii) యార్డ్ అండ్ ఎస్టేటు: అధికముగా పారిశ్రామికులను కలిగియున్న పారిశ్రామిక సంస్థలో లేబర్ సూపర్‌వైజరుగా కనీసం 3 యేండ్లు పనిచేసిన అనుభవము. మాజీసైనికోద్యోగులు, మాజీ పోలీసు అధికారి అయిన యెడల ముందుగా గమనింపబడును.

అభ్యర్థులు ఇతర విధములుగా అర్హులైన యెడల ఉద్యోగమునందు నియామకము చేసే అధికార్లు వారి యిచ్ఛానుసారము అభ్యర్థి యొక్క వయోపరిమితి పెంచవచ్చును. పదోయిట్టివారు తగుమైన ఫీల్డు పనియందు అనుభవము పొందియుండవలెను. అన్ని ఖాళీలు తాత్కాలికమైనవి. అయినా ఉద్యోగములో చేరినవారిని కొంతకాలము తరువాత ఖాయమైన ఉద్యోగములోనికి నియమించే విషయము అలోచించబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఒక యేడాది ప్రొబేషన్‌లో పనిచేయవలెను. ఉద్యోగములో నియమించిన తరువాత, సివిల్ సర్జన్ ద్వారా ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేటు దాఖలు చేయవలెను. జీతముతోపాటు, అన్ని ఉద్యోగములను కేంద్రప్రభుత్వ రేట్లప్రకారము అలవెన్సులు యివ్వబడును.డిపార్టుమెంటు నిబంధనల ప్రకారము తగుమైనవారు పొచ్చు ఉద్యోగములను పొందగలిగే అవకాశములు గలవు. మరియు తగుమైనవారికి ప్రారంభములోనే పొచ్చు స్కేలులో జీతము యిచ్చే అవకాశములున్నవి గంపు. ఎన్నుకొన్నవారిలో కొందరిని విదేశములకు శిక్షణకై పంపగల అవకాశములు కూడా గలవు.

దరఖాస్తులో క్రాస్ చేసిన రు. 5/- విలువగల పోస్టల్ ఆర్డరు (షెడ్యూలు కులములు/తెగలవారు రు. 1-25 న.పై. విలువగల పోస్టల్‌ఆర్డరు) జనరల్ మేనేజరు, హెవీ వెహికల్స్ ప్రాజెక్టు, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్, న్యూఢిల్లీవారి పేరున తీసి, తమ తమ సర్టిఫికేట్లు, సెల్ఫ్‌మోనియల్సుయొక్క అటెస్టెడ్ నకళ్లు జతపర్చి, 10-3-1963 వ తేదీ నాటికి జనరల్ మేనేజరునకు చేరునట్లు పంపవలెను. దరఖాస్తుపారములకు వ్రాయు అభ్యర్థులు తమ స్వంత అడ్రసు గలిగిన స్టాంపు అంటించని 9" × 4" కవరు పంపవలెను. ఢిల్లీలో ఇంటర్వ్యూ జరుగును. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులకు రానుపోను సెకండ్ క్లాస్ రైల్వేపాసింజరు టిక్కెట్లు వారి నివాస స్థలమునుండి న్యూఢిల్లీకి రెండు వైపులా ప్రయాణము చేయుటకై యివ్వబడును. ప్రయాణము చేయు సమయములో అమలులో నున్న రైల్వే రూల్సుప్రకారము తగ్గింపు రేట్లు ప్రయాణము టిక్కెట్లు అమలులో వున్నచో అలాగే వారికి రాకపోకలచార్జీలు పరిమితంచేసి ఖర్చబడును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు స్వంత ఖర్చులతో పనిలో వచ్చి చేరవలెను. ప్రభుత్వమునందు, క్వాసీ గవర్నమెంటు సంస్థలందు పనిచేసే అభ్యర్థులు, తమ అధికార్ల ద్వారా తమ దరఖాస్తులు పంపవలెను. ఇండియాలో యెచ్చటనైనా అభ్యర్థులు ఉద్యోగము చేయవలసియుండును.

గమనిక : ఖాళీల సంఖ్య అధిక సంఖ్యకు పెరగవచ్చును. DA 1557(2)/62

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

విశాఖపట్నమునందు ఆఫీసు,స్టోరేజి, నివాస వసతులు కట్టుటకుగాను, గారిసన్ ఇంజనీర్, విశాఖపట్నం-4 వారిచే 1963 ఫిబ్రవరి 28 తేదీలోగా అందునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఎస్టిమేటు విలువ రు. 1.32 లక్షలు. ఇతర వివరాలు కావలసినయెడల 16-2-63 తేదీ గల ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడగోరడమైనది. DA-250(1)/62.

చిత్తూరు ఎస్టేట్ అబాలిషన్ ట్రిబ్యునల్ కోర్టు O.P. No. 86/63

మనువుదార్లు: మైనర్లు జయప్రకాశ్,రమేష్, వెంకటేష్,కృష్ణవేణమ్మ, రామకృష్ణనాయుడు కాళహస్తి తాలూకా, గురుకులకంద్రిగ అనే వెంకటాపురం అండర్ హెమ్మారు ఎస్టేటుకు గవర్నమెంటు వెళ్లించిన ఫైనల్ కాంపెన్సేషన్ మొత్తముకు తమ హక్కు గుర్తించగోరుతూ మనువుదార్లు దాఖలు చేసిన మనువు పరిష్కార నిమిత్తం 2-3-63 ఉ. 11గంటలకు ఏవారణకు వస్తున్నది.

పి. వి. సుందరవరదులు, అడ్వకేటు.

మదరాసు వార్తలు

గ్రామాలలో వైద్య సౌకర్యాలు:

వైద్యం, ఆరోగ్యశాఖల నిర్వహణము ఫలితముగా మద్రాస్ ప్రభుత్వము గ్రామాల్లో వైద్యసౌకర్యాల వృద్ధి చేయడానికిగాను ఒక పథకమును అమలు జరుపుతున్నారు. ఈ పథకము ననుసరించి ప్రతి రాష్ట్రంలో ఒక జిల్లాను యిరువు బ్లాకులుగా విభజించి ఒక బ్లాక్ ఆఫీసరుద్వారా అమల జరుపుతారు. అయనకు సహాయంగా వైద్యం, ఆరోగ్య అధికారులు వుంటారు. ఈ పథకముద్వారా సమగ్రమైన వైద్యసౌకర్యాలను జిల్లాస్థాయికి తీసుకొని రాదలచారు.

రాజకీయబాధితులకు విద్యాసౌకర్యం

భారతప్రభుత్వం మంజూరుచేసి రాష్ట్రప్రభుత్వమువారు అమలు జరుపుతున్న విద్యాసౌకర్యాల పథకమును ఇప్పుడు రాజకీయ బాధితుల బిడ్డలకేకాక, విద్యాభ్యాసమును కొనసాగించదలచిన రాజకీయ బాధితులకుగూడా విస్తరింపచేశారు.

శ్రీ ఎ. ఎస్. సుబ్బరాజు మృతి

కాంగ్రెసుపార్టీకి చెందిన శాసనసభ్యుడు శ్రీ ఎ. ఎస్. సుబ్బరాజు 49 వ పిట 22 వ తేదీ మధ్యాహ్నం జనరల్ ఆస్పత్రిలో చనిపోయారు, వీరు మధురజిల్లా, బోడినాయకనూర్ నియోజకవర్గమునుండి ఎన్నికైనారు. వీరికి భార్య, ముగ్గురు కుమార్తెలు; ముగ్గురు కుమార్తెలు వున్నారు.

డబ్బింగు కళాకారుల సంఘం

మద్రాసు, ఫిబ్రవరి 24 : చిత్ర పరిశ్రమలోని డబ్బింగు విభాగం కళాకారుల—టెక్నీషియన్ల సమావేశం ఈనెల 17 వ త్యాగరాయనగరులోని జయంతి స్టూడియోలో శ్రీ శ్రీ అధ్యక్షతన జరిగింది. డబ్బింగ్ అవసరాలకు తగినంతగా ముడిఫిలిం సప్లయి చేయాలని కోరుతూ శ్రీ అనిసెట్టి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించారు. తరువాత నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు.

దొంగతనంగా గంధం చెక్కరవాణా

9 బస్తాలు స్వాధీనం : ఒకని అరెసు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 : మైసూరు రాష్ట్రంనుండి దొంగతనముగా హైదరాబాద్‌కు తెచ్చిన రు 3000 ల విలువగల 9 బస్తాల గంధం చెక్కను నిన్న పోలీసులు స్వాధీనము చేసుకున్నారు.

ఈ సందర్భమున అబ్దుల్ రహమాన్‌ను అరెస్టుచేసి నేడు మూడవనగర మాజిస్ట్రేటు ముందు హాజరుపరచారు. ఆయన రహమాన్‌ను పోలీసు కస్టడీలో పుచవలసిందిగా వుత్తర్వు చేశారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ జాన్ బన్సన్ ఈ కేసును దర్యాప్తుచేసి నరుకును స్వాధీనముచేసుకున్నారు.

గమనిక

[ఆంధ్రపత్రిక ఫిబ్రవరి 24 ఆదివారం పత్రిక 8-వ పేజీ 4-వ కాలంలో "9 తెలుగు చిత్రాలకు కేంద్ర బహుమతులు" అనే శీర్షిక తప్పుగా ప్రచురించబడింది. బహుమతులకు బదులు అవిన్నీ, 122 లో మిగిలినవిన్నీ, 6 ఫీచర్ ఫిల్మ్స్, 1 కన్నడ కథా చిత్రం, "ఎంటర్" చేయబడిన చిత్రాలు (ఎంట్రీలు) మాత్రమేనని గమనించగోరెదము—సం.]

చిదంబరం, ఫిబ్రవరి 22: 14 వన్నె బంగారం నగలు చేయడానికి సహకార పద్ధతిని అనుసరించి ఒక కర్మాగారాన్ని నెంకొల్పడానికి చిదంబరం నగల వర్తక సంఘం వారు నిశ్చయించుకున్నారు.

అమ్మకము

విద్యుద్దీపములతో వైశాల్యమైన పెద్ద భవనము కాచేటి నగరములో అమ్మకమునుకున్నది. ఖరీదు రు. 15,000 లేక దగ్గర. వలయువారు యీ క్రింది విలాసమునకు వ్రాయవచ్చును. శ్రీ చంద్రశేఖరం, రామకృష్ణా మిషన్ స్టూడెంట్స్ హోమ్స్, మైలాపూరు, మద్రాసు-4

మద్రాసు స్మాల్ కాజెస్ చీఫ్‌జడ్జి కోర్టు

దావా నెంబరు 7621/1962

వాది : ఉడ్‌లాండ్స్ తరపున మేనేజింగ్ పార్టనర్ బి. ఎం. నారాయణస్వామి

ప్రతివాది : ఎస్. శ్రీరామమూర్తి.

వాదికి చెల్లించవలసియున్న రు. 770 లను దరిమిలా వడ్డీ మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దాఖలు చేయబడిన పై దావా 28-2-63 ఉ. 11 గం.కు విచారణ వాయిదా పడినది. ఆ దినం ప్రతివాది హాజరుకానిచో ఎక్‌పార్టీగా విచారించి తీర్మానింపబడును.

ఎన్. సూర్యనారాయణ, వాది వకీలు.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వెస్టర్న్ జోన్

తూనుగుంట్ల రామలింగస్వామి జీవితముపై యూనిట్: ఓరియంటల్ గవర్నమెంటు సెక్యూరిటీ లైఫ్ అస్యూరెన్సు కంపెనీ జారీ చేసిన 864989 నెంబరు గల పాలిసీ పోయినదని నోటీసు వచ్చినందున ఈ ప్రకటన తేదీ లగాయతు 30 దినములలోగా ఎట్టి ఆక్షేపణలు దాఖలు కానిచో, డూప్లికేటు పాలిసీ జారీచేయబడును. (సం) సి. ఆర్. శేషన్, డివిజనల్ మేనేజరు, బొంబాయి.

క్రీడారంగం

ఆంధ్ర సైక్లింగ్ పోటీలు: నారాయణ.హుస్సేన్ గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో 50 మైళ్ళదూరానికి జరిగిన పందెమును కంకిపాడు ప్రవీణుడు ఎమ్. నారాయణరావు; బాలురకు 25 మైళ్ళదూరానికి జరిగిన పందెమును శాలిబండ సైక్లింగ్ క్లబ్‌కు చెందిన సయ్యద్ హాసజాద్ హుస్సేన్ గెలుచుకొన్నారు.

నారాయణరావు 50 మైళ్ళను ఒక గంటల ఒక నిమిషం ఒక్క సెకండులో పూర్తి చేశారు

హుస్సేన్ 25 మైళ్ళను ఒకగంట 19 నిమిషాల 22 సెకండులో పూర్తి చేశారు.

50 మైళ్ళ పందెం పురానా పూల్‌నుంచి పల్మక్‌లకు పోయిరావడం, బి. లక్ష్మణ రాజ్, కె. ఎస్ ఏడ్మారావు (బోవారం) ద్వితీయ తృతీయ స్థానాలు వహించారు.

బాలుర పోటీలో కృష్ణారావు (ఎ. ఎస్. సి. ఏ.), ముంతాజ్ అహమ్మద్ ద్వితీయ తృతీయ స్థానాల వహించారు. (స్వ. వి.)

బాబూరావు గెలుపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 : హైదరాబాద్‌నుంచి జడిచర్లవరకు పోనూ రానూ మొత్తం 95 మైళ్ళదూరానికి నిర్వహించిన సైకిల్‌పోటీ షాపలిబండ సైక్లింగ్‌క్లబ్‌కు చెందిన పి. బాబూరావు గెలుచుకొన్నారు అయన అదూరాన్ని ఐదుగంటలు 12 నిమిషాల 32 సెకండులో పూర్తి చేశారు

కె. దశరథరావు (సికిం), ఎ. జగన్నాథం (ఆర్. ఆర్. సి. సికిందరాబాద్) ద్వితీయ, తృతీయస్థానాల వహించారు

ఆంధ్ర టెన్నిస్ పోటీల్లో వాయిదా

తేందిసంఘంసూచన ఫలితం

విజయవాడ, ఫిబ్రవరి 22: మార్చి మూడవ తేదీనుంచి యిక్కడ ప్రారంభం కావలసిన ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘం సూచన ప్రకారం మార్చి 17 వ తేదీకి వాయిదా పడినట్టు టోర్నమెంట్ కమిటీ సెక్రటరీ శ్రీ బి. నారాయణరావు తెల్పుతున్నారు.

ఎంట్రీలకు గడువును మార్చి నాల్గవ తేదీకి పొడిగించారు.

ఫైనల్సు 24 న జరుగుతవి.

భారత మేటి ఆటగాళ్ళు ఈ పోటీలో పాల్గొంటారు. (మ. వి.)

బేగ్, జయసింహ ప్రతిభ

కలకత్తా, ఫిబ్రవరి 23: బెంగాల్, హైదరాబాద్‌లకు రెండు రోజులుగా యిక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ క్వార్టర్ ఫైనలు పోటీలలో అబ్బాస్ అలీబేగ్ (53), జయసింహ (65) బాట్ అయిపోయినందువల్ల హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్‌లో అధికృత సంపాదించుకొనడం చాలాకష్టం కాగలదు.

రెండవరోజు ఆట పూర్తి అయ్యేటప్పటికి స్కోరు యిలా వుంది

బెంగాల్ మొదటి ఇన్నింగ్స్—386.

[రాయ్-112; మిత్రా 98, మజిగోస్వామి-41, పాద్దార్-41, గిల్‌క్రిస్ట్ 124 పరుగులకు ఐదు వికెటు, హాక్ మహేంద్ర చెరి రెండు వికెటు నష్టపరిచారు]

హైదరాబాద్: మొదటి ఇన్నింగ్స్-నాలుగు వికెట్లకు 192.

[సబీర్-16, అబిద్ అలీ-20 అబ్బాస్ అలీబేగ్—ఒక సిక్సర్‌తో సహా 53, జయసింహ ఏడు బవుండరీలతోసహా 65, లతీఫ్ మోహన్ బౌట్‌కాలేదు-15, వెంకటేష్-బాట్‌కాలేదు 1, ఎస్. ట్రాలా-22; ఎల్. కిగ్ 83 పరుగులకు మూడు వికెటు, డి. ఎస్. ముఖర్జీ 55 పరుగులకు ఒక వికెట్ నష్టపరిచారు].

భారత టెన్నిస్ సంఘ కార్యవర్గం

చిదంబరంకు అధ్యక్షపదవి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 వచ్చే సంవత్సరానికి అఖిలభారత లాన్ టెన్నిస్ సంఘమునకు కింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షుడు: ఎస్. ఏ. చిదంబరం (ఈయన క్రికెట్ కంట్రోలుబోర్డు అధ్యక్షుడు కూడా)

గౌరవ కార్యదర్శి: సుమంత్ మిశ్రా, గౌరవ కోశాధికారి: ఎస్. ఆర్. నారాయణస్వామి.

సభ్యులు: ఎస్. ఏ. ఎస్. రామస్వామి (మద్రాసు); ఆర్. కె. ఖన్నా (ఢిల్లీ), ఆర్. దేశాయ్ (బొంబాయి), డాక్టర్ ఎస్. కపర్ (రాంచీ), బి. ఆర్. కపీసేతి (మైసూర్) పి. సి. ముఖర్జీ (బెంగాల్).

ప్రభుత్వ కార్యాలయాల్లో తనిఖీలు

ఆంధ్రనుండి బదిలీఅయిన ప్రాంతాల్లో అమలు

మద్రాస్, ఫిబ్రవరి 23 పటాన్కర్ తీర్పు ననుసరించి ఆంధ్రనుంచి బదిలీఅయిన ప్రాంతాలకు 1956 వ సంవత్సరపు మద్రాస్ అధికారభాషా చట్టమును విస్తరింపజేస్తున్నారు అధికారభాష అయిన తమిళమును జిల్లాస్థాయి వరకు అన్ని ప్రభుత్వకార్యాలయాలో అమల జరిపారు.

ఆంధ్ర ప్రాజెక్టులకు అమెరికా సహాయం

దక్షిణాది జర్నలిస్టుల పరిశీలనా పర్యటన

మద్రాసు, ఫిబ్రవరి 21 : దక్షిణరాష్ట్రాలకు చెందిన 20 మంది పత్రికా ప్రతినిధులు అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ తాలూకు ముగ్గురు ఉన్నతాధికారులతో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా సహాయం లభిస్తున్న ప్రాజెక్టులు సందర్శిస్తారు. వీరు మొత్తం 12 రోజులపాటు మద్రాసు, కేరళ, మైసూర్ రాష్ట్రాలలో ఇటుపంటి ప్రాజెక్టులనుకూడా చూస్తారు.

ఈ జర్నలిస్టు బృందం మార్చి 4—న హైదరాబాద్ వస్తుంది. అమరునాటి ఉదయం నల్గొండ కాలేజి, ఉస్మానియా అస్పత్రులను సందర్శిస్తారు. అతరువాత ఉస్మానియా విశ్వవిద్యాలయ కళాశాల, పంచవర్ష కళాశాలలనుచూచి అక్కడ ఏమిచేస్తున్నదీ కెన్నెడీ స్టేట్ (అమెరికా) యూనివర్సిటీ అధ్యక్షులను కలుసుకొంటారు. బుధవారం (6 వ తేదీ)నాడు వర్షాబు గోదావరిజిల్లాకు వెళ్లి అక్కడి పనులు జరుగుతున్న సాంఘిక వ్యవసాయపథకం (ప్యాకేజి ప్రాన్) పనిచేసే తీరునుగురించి తెలుసుకొంటారు. అక్కడి ఈ కార్యక్రమానికి సలహాదారుగా యు. ఎస్. ఏ. ఐ. డి. తరపున వచ్చి పనిచేస్తున్న ఎరిల్ ఐ. జేకన్‌సి కలుసుకొంటారు.

ఈ జర్నలిస్టుల పర్యటనను మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయం ఏర్పాటు చేసింది. ఇండియాలో విద్యుచ్ఛక్తి పథకాలు, వైద్యం, నర్సింగు, ఇంజనీరింగు విద్యాంగాలలోను వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులను హెచ్చించే కృషిలోనూ అమెరికన్ ఆర్థిక సహాయం ఎటా పెట్టుబడులుపెడుతున్నదీ చూసే అవకాశం ఈ పర్యటనవల్ల కల్గుతుంది.

ఈ బృందంలోని యు. ఎస్. ఏ. ఐ. డి వాషింగ్టన్ ప్రధాన కార్యాలయానికి చెందిన ఏ. ఉలిస్కీ న్యూఢిల్లీలోని యు. ఎస్. ఏ ఐడి కార్యాలయంలో ప్లానింగు, విద్యాశాఖ అధిపతి కెనెత్ ఎం. కాప్‌మెన్ పరిశ్రమల విభాగం డిప్యూటీ ముఖ్యాధికారి కెనెత్ ఎస్ లెక్, ఢిల్లీలోని అమెరికా సమాచార కార్యాలయం పబ్లిక్ అఫైర్స్ అఫీసర్ ఎడ్వర్డు జే. జాయిస్, మద్రాసు అమెరికా సమాచార కార్యాలయంలో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ మెనార్డ్ హెచ్. ఫోర్డ్ ఉంటారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: గోరఖ్‌పూర్‌లో నిర్మాణం కానున్న ఎరువుల కర్మాగారానికి కావలసిన ప్రధానమైన యంత్రాలన్నింటిని సరఫరా చేయడానికి జపాను కర్మాగారమండలి అమోదించిందని శ్రీ సుబ్రహ్మణ్యం లోక్‌సభలో తెలియ జేశారు.

యుద్ధవీరుల జాగీర్లు

జాగీర్ల రద్దుచట్టంనుండి మినహాయింపు: పంజాబ్ నిర్ణయం

చండీఘర్, ఫిబ్రవరి 21 : యుద్ధ వీరులకు ఇచ్చిన జాగీర్లను జాగీర్దారీ రద్దుచట్టం నుంచి మినహాయించడానికి పంజాబ్ ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నది.

ఈ విషయాన్ని రాష్ట్ర శాసనమండలిలో నీటిపారుదలమంత్రి శ్రీ రణజీత్‌సింగ్ వెల్లడి చేశారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; అంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, ఫిబ్రవరి 26

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-15 ప్రస్తుతాంశం 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ 7-30 వీరేంద్రకుమార్: నరోర్ 7-45 శాస్త్రీయ సంగీత్ 8-15 విజయవాడ వలె 9-00 పత్రికాసమాప్తి.

మ॥ 11-40 ఉన్నతపాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమం ప్రసంగం 1-00 పేరంటం (విజయవాడనుండిరిలే) 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి నలే 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 సుగం సంగీత 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 ఉ. వ

ప్రభుత్వోద్యోగులసమ్మెనిషేధం: తూర్పు పాకిస్తాన్ ఆర్డినెన్సు

జైలుశిక్ష, జుల్మానా విధింపుకు అవకాశం

ఢాకా, ఫిబ్రవరి 23: ప్రభుత్వోద్యోగులు సమ్మెచేయడాన్ని నిషేధించే అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికిస్తూ తూర్పుపాకిస్తాన్ గవర్నరు ఒక ఆర్డినెన్సును జారీ చేశారు. ఏడాదివరకు జైలుశిక్షను, రు 1000వరకు జుల్మానాను విధించడానికి దీనివల్ల అవకాశం కలుగుతుంది. మూడు నెలలపాటు ప్రజాక్షేమం దృష్ట్యా సమ్మెను నిషేధించవచ్చు కూడా.

ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోకొచ్చింది. వేతనాల స్కేళ్ళు పెంపుదల కోరుతూ ఫిబ్రవరి 10 నుంచి కాలవ్యవధి లేకుండా సమ్మెకు సాగించాలని పౌర ఉద్యోగుల సంఘాల ఐక్యమండలి నిశ్చయించినందున ఈ ఆర్డినెన్సు జారీ అయింది.

అధికార క్రమశిక్షణను పుల్లంపించి ఉద్యోగులు తీసుకుంటున్న చర్యలపట్ల తీవ్రాందోళన వ్యక్తంచేస్తూ రాష్ట్రప్రభుత్వం ఈ ఆర్డినెన్సుతోపాటే ఒక ప్రకటన చేసింది. ప్రభుత్వం ఇదివరకే 10 శాతం హెచ్చింపు మంజూరు చేసిందని, ఈలోగా డియ్. జి. హోం స్కేళ్ళు నవరించి నిశ్చయించిందని, అలవెన్సును మూలవేతనంలో విలీనంచేసి 10 శాతం హెచ్చింపుకు కలపడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నది.

ఈ ఉద్యోగుల మండలిని అక్రమ సంస్థగా పేర్కొంటూ రాష్ట్రప్రభుత్వంగా ఒక ప్రకటన చేసింది.

నెల్లూరులో బంగారు వ్యాపారుల హర్తాళ్

నెల్లూరు, ఫిబ్రవరి 20: నెల్లూరు పట్టణంలోని బంగారు నగల వ్యాపారస్థులు, ప్రభుత్వం అనుసరిస్తున్న బంగారు విధానానికి నిరసనగా నిన్న హర్తాళ్ జరిపారు.

ప్రభుత్వ సువర్ణ విధానానికి, ముఖ్యంగా నగల వ్యాపారులకు క్రమం లైసెన్సులు జారీ చేయనందుకు, 14 కారెట్ల పన్నె బంగారును వన్నయి చేయనందుకు, స్వర్ణకారులను విరుద్యోగులుగా చేసినందుకు నిరసనగా వెండి, బంగారు వ్యాపారస్థుల సంఘం వారు ఈ హర్తాళ్‌ను జరిపారు. పట్టణంలోని నగల దుకాణాలన్నీ మూసివేయబడినవి.

(స్వ. వి.)

చైనా - భారత్ వివాదం

నాసర్‌కు నెహ్రూనుండి మరో లేఖ

కైరో, ఫిబ్రవరి 23: చైనా భారత సరిహద్దు వివాదాన్ని గురించి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, అధ్యక్షుడు నాసర్‌కు మరొక లేఖ వ్రాసినట్లు ఈజిప్టు అధికారులు వెల్లడించారు. శ్రీ నెహ్రూ, అరబ్ రిపబ్లిక్ అధ్యక్షునికి యీ విధంగా వ్రాయటం యీ వారంలో యిది రెండవసారి.

చైనా భారత వివాదాన్ని పరిష్కరించటంలో కొలంబో రాజ్యాంగ సిఫార్సులకు సంబంధించిన 'కొత్త సమాచారం' యీ తాజా లేఖలో ఉన్నట్లు యిక్కడ భావిస్తున్నారు.

లాలీ లేఖను భారత విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ అందజేసివున్నారు. శ్రీ ఆర్. కె. నెహ్రూ యుగోస్లావియాకు వెళ్తూ యిక్కడికి వచ్చినప్పుడు ఈజిప్టు అధికారులతో సంప్రదింపులు జరిపి ఉన్నారు.

హోలెండ్‌లో ఆర్. కె. నెహ్రూ

వార్సా, ఫిబ్రవరి 24: విదేశాంగ వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ, నిన్న యిక్కడ పోలిష్ ఉప విదేశాంగ మంత్రి జోసెఫ్ విసివిక్‌ను కలుసుకొని సంభాషణలు జరిపారు.

ఆ తరువాత ఆయన, పోలిష్ విదేశీ వ్యాపార శాఖామంత్రి ఎటోల్డ్ ట్రాంప్సిన్‌స్కీం పోలిష్ సాంస్కృతికవ్యవహారాల శాఖామంత్రి శ్రీ టాడ్యూజ్ బాలిస్కీలను గూడా కలుసుకున్నట్లు పోలెండ్ అధికారవార్తాసంస్థ 'పాప్' రాత్రి ప్రకటించింది.

శ్రీ ఆర్. కె. నెహ్రూ గౌరవార్థం, శ్రీ విసివిక్స్ రాత్రి విందునేశారు.

చైనా-భారత సరిహద్దు వివాదంపై భారత దృక్పథాన్ని గురించి శ్రీ ఆర్. కె. నెహ్రూ పోలిష్ నాయకులకు వివరించినట్లు భావిస్తున్నారు.

ఇంతకు ముందు శ్రీ ఆర్. కె. నెహ్రూ బుడాపెస్ట్, వియానాశ్రమంపద్ద విలేకరులతో మాట్లాడుతూ, హంగరీ, భారతదేశాలకు సంబంధించిన సమస్యలపై హంగరీ ప్రభుత్వ నాయకులతో తాము జరిపిన సుప్రభాత పూర్వకమైన చర్చలు మొత్తంమీద లాభదాయకంగానే ఉన్నాయని తెలియజేశారు.

ఫిబ్రవరి 19 న న్యూఢిల్లీలో మధ్యప్రాంత రాష్ట్రాలమండలి సమావేశం జరిగింది. ఇందులో దేశీయాంగమంత్రి లాల్ బహాదూర్ శాస్త్రి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉన్నారు.

బర్మాలోని బ్యాంకులన్నింటి జాతీయీకరణ: ఢిల్లీ విస్మయం

ఆర్థికవ్యవస్థ రక్షణకు సైన్యం కట్టుదిట్టాలు

రంగూన్, ఫిబ్రవరి 23:

దేశంలోని దేశ, విదేశబ్యాంకు లన్నింటిని జాతీయంచేస్తూ బర్మాప్రభుత్వం నేడు వుత్తరువు జారీచేసింది.

హెచ్చరిక లేకుండా, కారణాలు తెల్పకుండా బ్యాంకులను జాతీయం చెయ్యడంపట్ల న్యూఢిల్లీ అధికారవర్గాలు సంభ్రమాశ్చర్యాలు ప్రకటించినవి.

స్థానిక కాలమానం ప్రకారం, మధ్యాహ్నం ఒంటిగంటనుంచి ప్రభుత్వపు ఉత్తరువు అమలులోకి వచ్చినట్లు బర్మారేడియో ప్రకటన వెలువడింది.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, లాయిడ్స్, నేషనల్, గ్రిండ్లేస్ వంటివి, జాతీయం చెయ్యబడిన విదేశీ బ్యాంకులలో ప్రముఖమైనవి.

మొత్తం 24 బ్యాంకులను జాతీయం చేశారు. వీటిలో విదేశీయుల యాజమాన్యంలోవి 14.

జాతీయం చెయ్యడానికి కారణాలను బర్మా ప్రభుత్వం తన ప్రకటనలో విశదపరచలేదు.

బ్యాంకుల జాతీయీకరణ నిర్ణయం తీసుకొన్నది విప్లవ నాయకమండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్.

సైన్యం అధ్వర్యంలో బ్యాంకులు

జాతీయీకరణ ఉత్తరువు అజమాయిషీకి, బ్యాంకుల నిర్వహణపద్ధతి పరిశీలనకు నలుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించినట్లు కూడా ప్రభుత్వప్రకటన వెల్లడించింది.

రంగూన్‌లోని బ్యాంకులన్నీ నేటిమధ్యాహ్నం సైనికాధికారుల అజమాయిషీక్రిందకు తేబడినవి.

ఓయ్యం వ్యాపారం జాతీయీకరణ జరిగిన కొద్దిరోజుల్లోనే బ్యాంకుల జాతీయీకరణకు ఉపక్రమించడం గమనార్హం. వచ్చేసంవత్సరం ఆరంభంనుంచి బియ్యం వర్తకం ప్రభుత్వపు అజమాయిషీలో జరుగుతుందని పాఠకులకు విదితమే.

రేడియో ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాలకే సాయుధులైన సైనికులు ప్రయివేట్ బ్యాంకుల ప్రాంగణాలకు సీళ్ళు వేశారు.

బ్యాంకుల సిబ్బందికి ఇబ్బంది వుండదని, వారి వస్తువులు వస్తువులు ఉండనే ఉంటవని ప్రభుత్వం హామీ యిచ్చింది.

అధికార ప్రకటన వెలువడగానే వాణిజ్య వర్గాలలో అల్లకల్లోలం కావచ్చింది.

వ్యాపారస్థులు దేశఆర్థికవ్యవస్థను ఛిన్నాభిన్నం చెయ్యకుండా కాపాడడం నిమిత్తం ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఎగుమతులు, దిగుమతులు, బియ్యం వ్యాపారం ప్రభుత్వం పరమౌతున్నట్లు అధికార ప్రకటన వెలువడినమీదట వర్తకులు ఒక్కొక్కవర్గంగాచేరి బ్యాంకులనుంచి సొమ్ము తీసివేసుకోవడం ప్రారంభించారు. ఆర్థికరంగములో సంక్షోభం కలిగించి ప్రభుత్వానికి అవఖ్యాతి తీసుకొనరాదలంచారని కొందరు ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వంవారు ఆన్ని శాఖలను తనఖీచేసి ఇవ్వవలసిన మొత్తాలను తూడునెలల్లో తీర్చివేసి కుటి బ్యాంకులను అదికార వర్గ సంఘం అందజేశారు.

చైనా బ్యాంకులు

బర్మాలో చైనీస్ పాకిస్తానీ బ్యాంకులు కూడా వున్నవి. ఇవి కూడా జాతీయం చెయ్యబడినవి. బ్యాంకుల అజమాయిషీ సంఘం అధ్యక్షుడుగా కర్నల్ క్యా నియమితులైనారు.

బ్యాంకు వ్యవహారాలు సవ్యంగా, యథావిధిగా కొనసాగగలవు కాబట్టి ప్రజాసామాన్యం కలతచెంద నవసరంలేదని ప్రభుత్వం అభయమిచ్చింది.

విదేశ ద్రవ్య మారకానికి దెబ్బ: ఢిల్లీ ఆతురత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23: స్వదేశీ, విదేశీ బ్యాంకులను జాతీయంచేస్తూ బర్మాప్రభుత్వం జారీచేసిన ఉత్తరువుల వివరాలు, ముఖ్యంగా నష్టపరిహారానికి సంబంధించిన వివరాలకోసం ఇక్కడి అధికారవర్గాలు, వాణిజ్యవర్గాలు నిరీక్షిస్తున్నవి.

భారతీయ బ్యాంకులు బ్రాంచి కార్యాలయాలు కొన్ని బర్మాలో పని చేస్తున్నవని, అవి ప్రధానంగా భారతీయ వ్యాపారస్థుల సహాయకారిగా వున్నవి. వీటి జాతీయీకరణవల్ల భారత్‌కు విదేశీ మారకద్రవ్య లభ్య సదుపాయం కొంత తగ్గుతుంది.

విదేశీ బ్యాంకులను మూసివేసి అంతర్జాతీయ వాణిజ్యాన్ని బర్మా ఎలా కొనసాగిస్తుందో చూడవలసి వుంటుందని బొంబాయిలోని బ్యాంకర్లు వ్యాఖ్యానించారు.

కృశ్చేవ్ భారత్ ప్రయాణం

మాస్కో, ఫిబ్రవరి 23: భారత్‌కు రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ బయలుదేరి పోవడాన్ని గూర్చి తమ కెటువంటి సమాచారము అందలేదని మాస్కోలోని భారతరాయబారి కార్యాలయోద్యోగులు చెబుతున్నారు.

వచ్చేనెలలో శ్రీ కృశ్చేవ్ కాంబోడియాకు వెళుతున్నారు. అక్కడికి పోతూ దారిలో భారత్‌లో ఆగ గలరన్న వార్తలు కొన్ని ప్రచారంలోకి వచ్చాయి.

గోవా విమోచన పోరాటం

రాజకీయబాధితుల పిల్లలకు విద్యాసౌకర్యాల విస్తరణ

తిరువేంద్రం, ఫిబ్రవరి 21: ఇతర రాజకీయబాధితుల విషయంలోమాదిరి, గోవా విమోచన పోరాటంలో పాల్గొన్న యానమ్మంది రాజకీయబాధితుల పిల్లలకు విద్యావిషయికమైన మినహాయింపులను విస్తరింపజేయాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

నగరంలో మశూచి

జనవరినుండి 50 మంది మరణం

మద్రాసు, ఫిబ్రవరి 23: వేసవివస్తున్న కొలదీ నగరంలో కలరాబదులుగా మశూచి ప్రారంభమైనందుకు కార్పరేషన్ ఆరోగ్యశాఖ అధికారులు ఆందోళనపడుతున్నారు. జనవరి 1 నుండి ఫిబ్రవరి 22 వరకు ఎక్కువగా దక్షిణమద్రాసునుండి 245 కేసులు అస్పత్రికి వచ్చాయి. అందులో 50 మంది మరణించారు.

పాశ్చాత్య సహాయం స్వీకరిస్తేనే దేశానికి భద్రత

చైనాతో సంధి కుదిరినా అది శాశ్వతంకాబోదని రాజాజీ హెచ్చరిక

మద్రాస్, ఫిబ్రవరి 23: దేశం భద్రముగా వుండాలంటే ఆసియాలో కమ్యూనిజమును అరికట్టుటకు కంకణము గట్టుకున్న బ్రిటన్, అమెరికాలాంటి దేశాల సహాయమును సాహసముతో అర్థించాలని శ్రీ సి. రాజగోపాలాచారి చెప్పారు.

రాయపేటలో నేటి సాయంత్రము, ఒక బహిరంగసభలో మాట్లాడుతూ రాజాజీ శాంతి వేరుభద్రత వేరు అన్నారు.

"శాంతి ఏర్పడివుంది. యుద్ధవిరమణ బదులు సంధి జరిగి శాశ్వత శాంతికూడా ఏర్పడినా ఏర్పడివచ్చును. అయితే అంత మాత్రముచేత భద్రత ఏర్పడదు.

కొంచలో అతిపాడనలు, వియాలో జరిగిన ఆత్రోసిటూ మహాసభలు శాంతికి దారి తీయవచ్చు. ప్రస్తుతము శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న మార్గముకూడా శాంతికి దోహదము చేయవచ్చును. ఈ మూడింటివలన చైనా కోరినవిధముగా శాశ్వతి చేకూరవచ్చు. దీనివలన భద్రత చేకూరదు.

ఈ భద్రత చేకూరాలంటే జనాభాద్విగుణమై, చైనావారితో దీటుగా జనాన్ని సాయుధులుగా చేయవలసివుంది. ఇది అసాధ్యం. కనుక భద్రంగా వుండాలంటే సహాయం చేయడానికి సిద్ధంగా వున్నవారి సహకారం తీసుకోవడమూ అవసరం. భారత్ రక్షణకు ఆసియాలో కమ్యూనిజంను అరికట్టాలనే ఉద్యమంగల రాజ్యాలతో కలవాలి. కొంత భూభాగమును చైనా ఆక్రమించి వున్నందున భారతదేశము ప్రస్తుతము ప్రమాదములో వున్నది. అందువలన ముందు వారి సహకారాన్ని అర్థించాలి. ఈ దేశాలనుండి సహకారమును కృతజ్ఞతతో స్వీకరించాలి. ఇప్పుడు అనుసరిస్తున్న పద్ధతి కృతఘ్నతగా వుంది. దేశంలో కమ్యూనిస్టులు గందరగోళము కల్పించుటకు యత్నిస్తున్నారు. అమెరికా ప్రజలలో ఏర్పడిన చిరాకు కొంత ఇటీవల అమెరికా రాయబారి టపన్నాసముతో వ్యక్తమవుతోంది.

భారతదేశ రక్షణకు తటస్థ విధానముగా సంబంధము లేదనే విషయాన్ని ప్రజలకు తెలియజెప్పాలి. తటస్థ విధానమునకు పాశ్చాత్య రాజ్యాలమధ్య ప్రచ్ఛన్నయుద్ధంతో కించిత్ సంబంధం వుంది. నెహ్రూవాలె నేను కూడా తటస్థవాదినే. ప్రచ్ఛన్న యుద్ధానికి సంబంధించినంతవరకు తటస్థముగా నేవుంటాను అయితే తటస్థ విధానమునకు చైనా దురాక్రమణకు సంబంధములేదు." అన్నారు.

శాశ్వత ప్రమాదమును ఎదుర్కొనుటకు తీసుకోవలసిన చర్యలు వేరు అనీ, అత్యవసర అధికారాలను ఎల్లకాలం కొనసాగించుటకు వీలు లేదని రాజాజీ అన్నారు.

మద్రాస్ రాష్ట్రంనుండి ఫిబ్రవరి 16 వరకు జరిగినదేమిటి? మొత్తము రు 2.21 కోట్లు వసూలయినవి. ఇందులో మద్రాస్ నగరమునుండి వసూలు రు 68 లక్షలువుంది.

రు 100 ల దొంగనోట్ల కేసులో 19 మందిపై నేరారోపణ

జార్జిటవున్ మాజిస్ట్రేట్ కోర్టులో విచారణ

మద్రాస్, ఫిబ్రవరి 23. అంతర రాష్ట్ర వందరూపాయల దొంగనోట్ల కేసులు నేరస్థుడుగా వున్న కరీంను పట్టుకునేందుకుగాను మద్రాస్‌నుంచి ఒకపోలీసు అసిస్టెంటు కమిషనర్ కర్నూలుజిల్లా ఉప్పలపాడు కొండలను 15 మైళ్ళదూరం రెండుసార్లు ఎక్కి దిగవలసి వచ్చింది.

దొంగనోట్లను తయారుచేయుటకు ఉద్దేశించిన బ్యాంకుల పెట్టెను తీయుటకుగాను బ్లేడ్స్‌కేస్‌లోని పార్థసారథి దేవాలయంలో చెరువులో ముగ్గురు జాంక్లు దిగవలసి వచ్చింది.

ఈ కేసులో నేరస్థులను పట్టుకొనుటకు సంబంధించిన సంఘటనలను వివరిస్తూ ఈ విషయాలను పోలీసు కమిషనర్ శ్రీ ఆర్. రంగమహాదేవన్ నేడు తెలియజేశారు.

ఇవాళ మధ్యాహ్నం, జార్జిటవున్‌లోని వాంత మాజిస్ట్రేటు ముందు నేరారోపణ పత్రము దాఖలుచేశారు.

ఇంతవరకు ఇద్దరు అప్రూవర్లతో సహా 21 మంది నిర్బంధములో వున్నారు. మరొక నేరస్థుడు కన్నన్ అనే వాడు ఇంకా చిక్కలేదు.

1000 పత్రాలు, వస్తువులు, అయిదు ముద్రణాయంత్రాలు ఒక కటింగ్ యంత్రము రు 25 వేలకు పైగా విలువగల వాటిని స్వాధీనము చేసుకున్నట్లు పోలీసు కమిషనర్ చెప్పారు. మద్రాస్, మైసూరు ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన సాక్షులు 200 మంది వరకు వున్నారన్నారు. అరెస్టుఅయిన వారిలో 11 మంది నేరాన్ని అంగీకరిస్తూ స్టేట్‌మెంట్లు ఇచ్చారని చెప్పారు.

నేరస్థులలో నొకరైన నరసి. రాయలచెట్టి భార్య కృష్ణవేణిని కూడా అరెస్టుచేసినట్లు తెలియజేశారు.



అందరూ అభిలషించే బహుమతి

జెయకో కేంబ్రిడ్జి అలారమ్

ఉపయోగకరమైనది – అందమైనది – సులభంగా ఇవ్వగలిగినది!

జెయ్‌కో 'కేంబ్రిడ్జి' అలారమ్ ఇవ్వడానికి పుచ్చుకోడానికి కూడా మర్యాదగా ఉంటుంది. స్ట్రీమ్‌లైన్ చేయబడింది, నీసలైన కాలాన్ని చూపిస్తుంది. న్యాయమైన వెల. ముప్పుదారికే రకరకాల రంగుల్లో. రంగులో మీకు నచ్చినవి తీసుకోవచ్చు.

ముఖ్యమైన వారి వ్యాపారస్థులందరివద్ద దొరకును

జెయ్‌నా క్లిమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఢిల్లీ-6.

సౌత్ ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:

మెసర్స్ సి. జె. షేత్, 2 బందర్ స్ట్రీటు, మద్రాసు-1.

మెసర్స్ సి. జె. షేత్ & కంపెనీ, 127 సుల్తాన్‌పేట, బెంగుళూరు.

JWT-JC-2445-TE

దక్షిణ ప్రాంతమునకు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్: సి. జే. షేత్, 2, బందర్ వీధి, మద్రాసు-1. మెసర్స్: సి. జే. & కంపెనీ, 127, సుల్తాన్‌పేట, బెంగుళూరు-1.

మీ అరికాళ్ళయందలి, అరిచేతులందలి

చర్మపు పగుళ్లకు, పొక్కులకు

చిడుమునకు, దురదలకు

సపట్ మలామ్

వాడండి

ఇది మీ చర్మమును నునుపుగా, ఆరోగ్యంగా వుంచును.

ప్రతిచోట అమ్మబడును.

తయారుచేయువారు: సపట్ & కంపెనీ, బొంబాయి-2.

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన మీకు ఇష్టమగు ఒక పువ్వును పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ నివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిశాస్త్రములోని రహస్య గణితము. మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోని మీయొక్క అదృష్టము, లాభ నష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, వర దేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 వ. పై. ఒక్క మాత్రమే వి. పి. గా పంపగలము. (వి.పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్ట గ్రహము లేవైనా ఉన్నట్లయితే పరిహారం తెలియగలదు. వివరములు మీపూవుపేరున పంపబడును. మా లోగట్టా తృప్తిగా లేనివిడల పైకము వాపసు. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothish (AP): JULLUNDUR CITY.



ఫ్లోరెసెంట్ దీపాలను వాడే వారికి మా మనవి!

దీపం దీర్ఘకాలం మన్నుటకు

ఫిలిప్స్ పాలియెస్టర్ బలాస్టులను అమర్చుకోండి

NATIONAL DEFENCE GIVE TO LIVE

PHILIPS

విరిప్ప ఇండియా లిమిటెడ్

JWT-P 6101

WATER

for all your needs

get it with

Myers or Wasp PUMPS



WATER SUPPLY SPECIALISTS PVT. LTD.

Dept. No. 49, 330, Thambu Chetty St. Madras-1.

Hyderabad Depot: 2670-74, Gashmundy Road, Secunderabad (A.P)

వేలము నోటీసు

నాయుడుపేట పంచాయతి

నెల్లూరు జిల్లా, నాయుడుపేట పంచాయతి కూరగాయల మార్కెట్టు, మత్స్య మాంసముల మార్కెటు, బస్ స్టాండుమీద రుసుములు వసూలుచేసుకొను హక్కున్ను, కూరగాయల మార్కెటు వెలుపల కట్టబడియుండు వాలుగు కొట్లను లీజునకు బాడుగలమీద యిచ్చుటయున్ను, బస్ స్టాండ్‌లోని మంగలిషాపు, కాఫీ హోటల్, 1, 2, 3, 4 నెంబర్లుగల నాలుగు కొట్లు కౌలునకు ఇచ్చుటయున్ను, యీ దిగువ పుదహరించిన ప్రకారం పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారిచే వృత్తర్వు పొందినవారిచేగాని 4-3-1963 తేది మ॥ 3 గంటలనుంచి నాయుడుపేట పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం చేయబడును. వేలం షరతులు యీ పంచాయతీ ఆఫీసు పనివేళలు కాయిలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	వివరము	గుత్తల పరిమితి	ప్రథమ డిపాజిట్టు
1.	కూరగాయల మార్కెట్టు	1-4-1963 తేది మొదలు 30-3-1964 తేది వరకు (ఒక సం॥మునకు ఒక రోజు తక్కువ)	రు. 100/-
2.	కూరగాయల మార్కెట్టు బయట కట్టబడిన కొట్లు	— డిటో —	కొట్టు 1 కి 75/-
3.	బస్ స్టాండ్	— డిటో —	100/-
4.	మత్స్య మాంసముల మార్కెట్టు	— డిటో —	100/-
5.	బస్ స్టాండ్ ఆవరణములోని మంగలిషాపు	— డిటో —	100/-
6.	బస్ స్టాండ్‌లోని కాఫీ హోటల్	— డిటో —	500/-
7.	బస్ స్టాండ్‌లోని నాలుగు కొట్లు	— డిటో —	కొట్టు 1 కి 100/-

నాయుడుపేట 21-2-1963

(సం) ఎస్. రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ఈ

ఆఖరి అవకాశాన్ని వినియోగించుకొనండి

6 1/2%

1977 బంగారపు బాండ్లను

వెంటనే కొనండి

1963 ఫిబ్రవరి 28 వ తేదీ తరువాత వీటి అమ్మకం నిలిపివేయబడుతుంది

వివరాలను

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయాలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు, వాటి సబ్సిడియరీ బ్యాంకులలో పొందవచ్చును.

DA. 62/776

ప్రజా సౌకర్యాలకు స్వశక్తితో సహాయం

ఖమ్మం సభలో ధనవంతులకు మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి విజ్ఞప్తి

ఖమ్మం, ఫిబ్రవరి 23 : అప్పుడప్పుడూ, తదితర ప్రజాసౌకర్యాల నిమిత్తం, ప్రభుత్వం సహాయం కోసం చిక్కిస్తూ కూర్చోకుండా ధనవంతులు ముందుకు వచ్చి, ఉదారంగా విరాళా లివ్వడం ద్వారా అని ఏర్పాటు చేసుకోవటం మంచిది. తద్వారా సొమ్మిస్తు పద్ధతి సమాజం క్రమంగా ఏర్పడుతుంది. అందుకు మన కర్తవ్యాన్ని మనం నిర్వర్తిస్తుండాలి." అని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, క్రీడాంగణాన్ని బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇప్పటికి నెల రోజుల క్రితం ఖమ్మం పట్టణంలో, సహకారిగా అప్పుడప్పుడు ఉన్న వ్యక్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఉచిత నేత్రచికిత్సా శిబిరం ముగిసిన ఉత్సవం సందర్భంగా ఈ సభ స్థానిక పార్టీ సంఘం భవనంలో ఏర్పాటైంది. నేత్ర చికిత్సా శిబిరం ప్రధాన వైద్యులు డాక్టర్ శ్రీ పి. వీరారెడ్డిగారికి, వారి సేవా తత్వానికి కృతజ్ఞతాభివందనగా కీర్తి బహూకరించబడింది.

సభకు జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జె. వెంగళరావు అధ్యక్షత వహించారు. అప్పుడప్పుడు సిబ్బంది సేవనూ, నిర్విరామంగా జరిగిన కృషినీ అభినందించారు. జిల్లా కలెక్టరు శ్రీ అనుపల్లా సంబూద్, అప్పుడప్పుడు జిల్లాలో జరిగిన ఉపకారాన్ని వివరించారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో ఖమ్మం జిల్లా వెనుకబడి ఉండటం దమ్ము లేకుండా ఉన్న మన్నారు. ఇక్కడ అప్పుడప్పుడు స్థలం కోసం లక్ష రూపాయలు మంజూరు చేశారనీ అప్పుడప్పుడు భవనాల నిమిత్తం ఉదార హృదయంతో దాతలు ముందుకు రావాలనీ అన్నారు. నెల్లూరులో మనాడు లక్షం రూపాయలను ఒక దాత అప్పుడప్పుడుకి విరాళం యిచ్చి రన్నారు. అలాగే యిక్కడ కూడా ఎవరన్నా దాతల నిరాళంతో నిర్మించుకుంటే బాగుంటుందన్నారు. అంతా ప్రభుత్వమే చేస్తుందని ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తూ కూర్చోకుండా అత్యవసర ప్రజా సౌకర్యాలన్నీ ప్రజలే ఏర్పాటు చేసుకోవడం అలవాటు చేసుకోవాలి అని అలా సోషలిస్టు సమాజ స్థాపన క్రమక్రమంగా పూర్తి అవుతుం దన్నారు. నెంబోజులు నిర్విరామంగా నడిచిన ఉచిత నేత్రచికిత్సా శిబిరంలో 19022 మందికి నేత్రవైద్యం జరిగింది. 1563 మంది బస్‌పేషెంట్లుగా చేర్చుకోబడ్డారు. వీరిలో 1445 మందికి ఆపరేషన్లు జరిగినవి. సరాసరిన రోజు బెడ్కింగ్ 656 మంది చొప్పున ఆస్పత్రిలో వైద్యం జరిగింది. 1678 మందికి మరోసారు సిఫారసు చేయబడినవి. ఇందులో 550 మందికి ఉచితంగా మరోసారు ప్రసాదించారు.

ప్రణాళికలు-పల్లెటూళ్లు

"ఢిల్లీ నగరంలో తయారయ్యే ప్రణాళికా పథకాలు పల్లెటూళ్ళ వరకిచ్చి సరిపోయేట్టుగా ఉండవు. పల్లెటూళ్ల అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రాధాన్యతా క్రమం, అవసరాలూ, ఢిల్లీలో ఉన్నవారి స్థానాలలో ఉన్న ప్రణాళికా సంఘ సభ్యులందరికీ సరిగా అవగతం కావు. కాబట్టి ప్రణాళిక పథకా లెప్పుడూ పల్లెటూళ్ళ నుండి ఢిల్లీకి చేరాలి కాని, ఢిల్లీనుండి పల్లెటూళ్లకి కాదు. స్థానిక విషయాలు మన దృష్టిలోనికి సరిగా రావటంలేదని అనుభవం పుష్కలంగా కన్పిస్తున్నది." అంటూ రాష్ట్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పాలేరులో జరిగిన బహిరంగసభలో తన అభిప్రాయం వెలిబుచ్చారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి హైదరాబాదు నుండి ఖమ్మం వస్తూ, ఈ జిల్లాలో పాలేరు సంపాయితీ సమితి భవనాలలో కొన్ని గదుల నిర్మాణానికి శంకుస్థాపన త్సవం జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంగళరావు అధ్యక్షత వహించారు.

పాలేరు సంపాయితీ సమితి అధ్యక్షులు శ్రీ రావులపాటి సత్యనారాయణరావు స్వాగతం ఇచ్చారు. సమితి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను గురించి మంత్రికి విజ్ఞప్తి చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ, "నిజాం ప్రభుత్వ కాలంనాడు నిర్మించిన పాలేరు, వైరా, ప్రాజెక్టులు తప్ప ఈ జిల్లాలో రకరకాల పథకాలు కొత్తగా నీటి పారుదల నిర్మాణాలు ఇంతవరకూ జరగనే లేదు" అన్నారు. వ్యవసాయం జీవనాధారంగా కల ప్రదేశాలలో నీటిపారుదల సౌకర్యాలు లేకపోవటం చాల అసౌకర్యాలకూ, నిరుత్సాహానికీ కారణం అవుతుందనీ చెప్పారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ "మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో మూడేళ్ల వ్యవధిలో వచ్చిన నాటినుండీ నీటి పారుదల ప్రాజెక్టులు చెప్పుకోదగినవి ఏవీ ఒకటో రెండో నిర్మించబడినాయనీ, పరిస్థితులు అట్లున్నప్పుడు వెనకటి పాడుబాలో నిర్మించిన వాటినుంచేనీ అన్నారు. రాష్ట్రం మొత్తం అంతే ఉంటున్నారు. ప్రభుత్వం అభివృద్ధి కృషిలో అన్ని జిల్లాలూ సమానదృష్టితో చూడవలసి ఉందన్నారు.

"ఖమ్మంజిల్లా వెనుకబడిన జిల్లాగా పేరంతా అనటం నాకు లజ్జగుంగా ఉంది. ఇది కృష్ణా, గోదావరి జిల్లాలకు అనుసరించింది..... తెలంగాణా ప్రాంతీయ సంఘం తెలంగాణా జిల్లాలలో నీర్వహణనిచ్చిన అభివృద్ధి కార్యక్రమాలను సరిచేస్తుంది. ఇక జిల్లాలను కూడా దృష్టిలో ఉంచుకోవాలి అన్నారు.

"పాలేరు ప్రాంతం వారికి 'నాగార్జున సాగరం' ప్రాణం దశలోనే ప్రయోజనం నేరుకూరుతుంది. అప్పుడు కృష్ణా జిల్లావారి లాగే మీ జిల్లావారు కూడా అభివృద్ధి చెందుతారు అన్నారు.

ప్రభుత్వం బడ్జెట్టులో సగం భాగం గ్రామసాయం, విద్యుచ్ఛక్తి శాఖలో వ్యయానికే కేటాయించబడుతున్నదని మంత్రి శ్రీ ఎ. సి. తెపారు. నీటి సరఫరా స్థితి బాగా ఉన్న ప్రాంతాలవారు కూడా వ్యవసాయికేతర ఉపయోగాలకూ విద్యుచ్ఛక్తిని అడుగుతున్నారు. కాని, న్యాయం ఆలోచించే మాటైతే, నీటిపారుదల సౌకర్యాలు సరిగా లేని ప్రాంతాలవారికి విద్యుచ్ఛక్తిని ప్రథమంగా సమకూర్చి చేరువలనీ ఉంటుంది. కాబట్టి విద్యుత్తు కోరేవారంతా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నాను." అని విజ్ఞప్తి చేశారు.

ప్రతి జిల్లాలోనూ సమూనా పథకం ఒకదానిని ప్రారంభించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్టుగా శ్రీ రెడ్డి తెలిపారు. దీనికి అయిదారికన్ ద్రవ్య సహాయం అభిమతందనీ ప్రతి స్కీముకు సుమారు రెండు కోట్ల రూపాయలు వ్యయం అవుతాయనీ అన్నారు.

ప్రథమంలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి శంకుస్థాపనను గురించి మాట్లాడుతూ శంకుస్థాపనలు జరపటం తనకు భయం కలిగిస్తుందన్నారు. అది చివరికి నిర్మాణం జరుగుతుందో లేదో తెలియదన్నారు. ఎన్నికల ముందు అనేకపోట్ల, అనేక భవనాలకు శంకుస్థాపనలు జరిగినవి. వాటిలో చాల భాగం ఆ పక్క పునాదిరాయితోనే ఉన్నాయి. అందుకని శంకుస్థాపనలు జరపటంకన్నా, పేర్మైన భవనాలకు ప్రారంభోత్సవం జరపటం అంటే సంతోషంగా ఉంటుంది" అని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. ఈ భవనం త్వరలో నిర్మాణం కాగలదని ఆశిస్తున్నా నన్నారు.

సభా ప్రారంభంలో జిల్లా కలెక్టర్ శ్రీ అనుపల్లా సంబూద్ జిల్లాలో జరుగుతున్న నిర్మాణాత్మక కార్యక్రమాలను వివరించారు.

పాలేరు సమితి అధ్యక్షులు శ్రీ కర్ణాటి కృష్ణయ్యగారు కృతజ్ఞతలు అర్పించారు.

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 : రాష్ట్రపతి పదవ గంటకు రాజ్యసభ సమావేశం జరుగుతున్న సందర్భంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఫిబ్రవరి 25 వ ఏమూడాలు ఇస్తారు.

రాష్ట్రంలో పాఠశాలల వార్షికోత్సవాలు

కాకినాడ, ఫిబ్రవరి 18 : జగన్నాథపురం మాధ్యమిక పాఠశాల వార్షికోత్సవమూ, ఆటల పోటీలూ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంటు డిప్టీ సెంట్ కర్నల్ పి. యస్. రావు అధ్యక్షతను జరిగినవి. శ్రీ వై. సూర్యనారాయణ బహుమతులకు స్వాగతం చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ సి. హెచ్. సూర్యనారాయణమూర్తి, పాఠశాల నివేదికను చదివారు. శ్రీ యులను వెంకటేశ్వర్లు పాఠశాల పత్రికను ప్రారంభోత్సవం చేశారు. పురపాలక సంఘ విద్యాధ్యక్షుడు, శ్రీ కేవీపెట్టి వరపలరావు బహుమతి ప్రదానం చేశారు. (స్వ. వి.)

రుద్రపాక

స్థానిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఈనెల 9వ తేదీన తుర్పు కృష్ణా జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ నన్నపనేని వీరయ్య చౌదరి అధ్యక్షతన జరిగినది. ఉదయం జండా ప్రతిష్ఠాపన, ఆటల పోటీలు జరుపబడినవి. మధ్యాహ్నం సైన్సు చిత్రకళ, జూనియర్ రెడ్‌క్రాస్ ప్రదర్శనలు నిర్వహించబడినవి. విద్యార్థుల తల్లి దండ్రుల సమావేశానంతరం, బహిరంగసభ జరిగింది. పాఠశాల సారస్వత పత్రిక 'బాలమంజరి'ని జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయిని శ్రీ పి. వెంకయ్య ఆవిష్కరించారు. తదనంతరం అధ్యక్షుల తొలి పలుకులు, ప్రధానోపాధ్యాయిని నివేదిక సమర్పణ, ఆహ్వానించబడిన ప్రముఖుల ఉపన్యాసములు జరిగినవి. నిషేధ పోటీలలో గెలుపొందినవారికి శ్రీ పి. వెంకయ్య బహుమతులు పంచారు. తరువాత జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో బహుమతులు నిర్ణయించబడినవారికి శ్రీ కొదారి గోపాలరావు బహుమతులు పంపిణీచ్చారు. ప్రధానోపాధ్యాయుని వందన సమర్పణలో, జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

గూడూరు

గూడూరు (కృష్ణాజిల్లా) ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఈనెల 11 వ శ్రీ భానుడు కుటుంబరావు అధ్యక్షతన జరిగినది. శ్రీయులు బి. వి. జోగారావు, ఎ. ఎస్. అవధాని, ఎస్. టి. జి. రంగాచార్యులు, కేసూరి పీతాంబరశాస్త్రి, సి. హెచ్. నాగభూషణాచార్యులు, వి. సత్యకారరావు ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ వై. వి. రాఘవరావు బహుమతులు పంచిపెట్టారు. సభానంతరము విద్యార్థులు, విద్యార్థినులు వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు. 12 వ తేదీన పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ద్వితీయ వార్షికోత్సవం శ్రీ పి. హెచ్. నాగభూషణాచార్యుల అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి నివేదిక సమర్పించిన తరువాత పలువురు సమాజాలు ఉపన్యసించారు. శ్రీ జి. రంగనాయకులు వందన సమర్పణ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులతో మూడు నాటకాలు ప్రదర్శింపబడినవి. వసూలయిన రు. 333 లు రక్షణనిధికిగాను పరిషత్ కార్యదర్శికి సమర్పించారు. ఉత్తమ నటులకు బహుమతి ప్రదానం జరిగింది. పూర్వ విద్యార్థి సంఘంవారు రక్షణనిధికిగాను ఒక గ్రంథమును వేలం వేయగా వచ్చిన రు. 5 లు రక్షణనిధికి, గ్రంథమును పాఠశాలకు సమర్పించారు.

తణుకు

తణుకు, ఫిబ్రవరి 12 : బహుళార్థ సాధక పాఠశాల వార్షికోత్సవం శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షతన వైభవముగా జరిగినది. శ్రీ యు. ఎస్. బావాజీ ప్రారంభోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కర్రి పుల్లయ్యనాయుడు పాఠశాల నివేదికను చదివారు. ఇటీవల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎ. సుబ్బిశెట్టి నాయుడు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు మాట్లాడారు. విద్యార్థి నాయకులు శ్రీ ఎస్. గౌర్రాజు శ్రీ వై. రాజారావు నివేదికను సమర్పించారు.

'జన గణ మన'తో సభ ముగిసింది.

టంగుటూరు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము ఈనెల 17 వ కావలి విశ్వోదయ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ పి. చన్నారాయుడు అధ్యక్షతన జరిగింది. శ్రీ వేదుల సత్య నారాయణశాస్త్రి, శ్రీ కొలనుకొండ శ్రీధరరావుగార్లు "ప్రాచీన ఆంధ్ర సాహిత్యము—ధర్మ కామ మోక్షములు" అను విషయముపై ఉపన్యసించారు. సభాధ్యక్షులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ రామచంద్రుడు రామారావుగారి బహుముఖ సేవను పాఠశాల భవన నిర్మాతల దాతృత్వమును ప్రశంసించారు. విద్యా విషయక, ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు, యోగ్యతాపత్రములు ప్రదానం చేయబడినవి. విద్యార్థులు కొన్ని నాటికలను ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వందన సమర్పణ చేశారు.

శ్రీ జగదీశ్ గురుకుల విద్యాలయం

విజయవాడ, ఫిబ్రవరి 17 : పై విద్యాలయం 5 వ వార్షికోత్సవం శ్రీ కివలెంక బసవయ్య శాస్త్రి అధ్యక్షతన జరిగినది. శ్రీ నిడుముక్కల సుబ్బారావు ప్రార్థనతో కార్యక్రమం మొదలైంది. కార్యదర్శి నివేదికను సమర్పించారు. తమకు సహాయపడుతున్న శ్రీ మాజేటి రామమోహనరావు, శ్రీ కోటి వీరభద్రరావు గార్లకు కృతజ్ఞతను వెల్లడించారు. అధ్యక్షుల ప్రసంగానంతరం శ్రీ ఎ. జి. కృష్ణమూర్తి ఏకపాత్రాభినయం ప్రదర్శించారు. శ్రీ నిడుముక్కల సుబ్బారావు 'రామదాసు జైలు' నీమ నటించి తమ నటనా వైదుష్యాన్ని ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలందుకొన్నారు. శ్రీ ఎ. హెచ్. రామశర్మ 20 రకాల నడకలు నడిచి చూపించారు. కార్యదర్శి వందన సమర్పణతో సభ ముగిసింది.

మార్కాపురం

స్థానిక హాయ్యర్ సెకండరీ పాఠశాల వార్షికోత్సవము ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. అప్రజాపం అధ్యక్షతన, పరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం కుమారి మేరీ గాబ్రియల్ అధ్యక్షతన జరిగినవి. ఎంపాయరీ అధ్యక్షుడు శ్రీ పి. సుబ్బరామయ్య హాయ్యర్ సెకండరీ పాఠశాలలో జాతీయ పతాకమును ఎగురవేసి, తదనంతరము సైన్సు ప్రదర్శనమునకు ప్రారంభోత్సవం చేశారు. బాలికోన్నత పాఠశాలలో పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జంకె రామిరెడ్డి పతాకావిష్కరణ చేశారు. కుమారి మేరీ గాబ్రియల్ పాఠశాల వార్షికోత్సవ ఉద్దేశ్యమును తెలిపారు. పతాక ప్రసూచిత — మా పాఠశాల' అన్న అంశాలపై విద్యార్థినులు అనసూయ, జి. ఇందిర, కె. ఎస్. నిజయ, డి. మోహిని ఉపన్యసించారు : పాఠశాలందు బాల బాలికలు ప్రధాన అతిథి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పుల్లారి సుబ్బారెడ్డిపట్ల గౌరవ పురస్సరముగా విన్యాసాలు చేశారు.

పై పాఠశాలం సమిష్టి అధ్యక్షతనున హాయ్యర్, సెకండరీ పాఠశాలలగుతో, జిల్లా సమస్యలు శ్రీ ఎ. ఎల్. నారాయణరెడ్డి అధ్యక్షత బహిరంగసభ జరిగినది. బాలికోన్నత పాఠశాల తరపున కుమారి మేరీ గాబ్రియల్, హాయ్యర్ సెకండరీ పాఠశాల తరపున కుమారి ఇందిర, ఆటల పోటీలలో గెలుపొందినవారికి శ్రీ పి. వెంకయ్య బహుమతులు పంచారు. తరువాత జరిగిన సభలో పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పి. యస్. రావు, శ్రీ పి. ఎస్. ఎ. జి. రంగనాయకులు, సేమూరి పీతారామశాస్త్రి, సి. హెచ్. నాగభూషణాచార్యులు, వి. సత్యకారరావు ప్రభృతులు ఉపన్యసించారు. శ్రీ వై. వి. రాఘవరావు బహుమతులు పంచిపెట్టారు. సభానంతరము విద్యార్థులు, విద్యార్థినులు వైజ్ఞానిక ప్రదర్శన తిలకించారు. 12 వ తేదీన పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం ద్వితీయ వార్షికోత్సవం శ్రీ పి. హెచ్. నాగభూషణాచార్యుల అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి నివేదిక సమర్పించిన తరువాత పలువురు సమాజాలు ఉపన్యసించారు. శ్రీ జి. రంగనాయకులు వందన సమర్పణ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులతో మూడు నాటకాలు ప్రదర్శింపబడినవి. వసూలయిన రు. 333 లు రక్షణనిధికిగాను పరిషత్ కార్యదర్శికి సమర్పించారు. ఉత్తమ నటులకు బహుమతి ప్రదానం జరిగింది. పూర్వ విద్యార్థి సంఘంవారు రక్షణనిధికిగాను ఒక గ్రంథమును వేలం వేయగా వచ్చిన రు. 5 లు రక్షణనిధికి, గ్రంథమును పాఠశాలకు సమర్పించారు.

తిరువూరు

తిరువూరు, ఫిబ్రవరి 12 : బహుళార్థ సాధక పాఠశాల వార్షికోత్సవం శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు అధ్యక్షతన వైభవముగా జరిగినది. శ్రీ యు. ఎస్. బావాజీ ప్రారంభోత్సవం జరిపారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కర్రి పుల్లయ్యనాయుడు పాఠశాల నివేదికను చదివారు. ఇటీవల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎ. సుబ్బిశెట్టి నాయుడు బహుమతులు ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు మాట్లాడారు. విద్యార్థి నాయకులు శ్రీ ఎస్. గౌర్రాజు శ్రీ వై. రాజారావు నివేదికను సమర్పించారు.

'జన గణ మన'తో సభ ముగిసింది.

దక్షిణాదిహోటళ్లలో ఆరోగ్య పరిస్థితులు

ఇంకా మెరుగుపరచాలని శ్రీ కదప సూచన

(ఆంధ్రపత్రిక విశేషం)

విజయవాడ, ఫిబ్రవరి 20. దక్షిణాదిలోని హోటళ్లలో పరిశుభ్రత, ఆరోగ్యకర పరిస్థితులను యింకా మెరుగుపరచవలసివుంది. దేశంలోని హోటళ్ళు, ముఖ్యంగా దక్షిణాదిలోని హోటళ్ళు పాశ్చాత్యదేశాలలోని హోటళ్ళు కేమి తీసిపోవు. అని గూడూరు కేశవ డిప్యూటీ డైరెక్టరు జనరల్, హోటళ్ల వర్గీకరణ సంఘాధ్యక్షుడు అయిన శ్రీ జి. ఆర్. కదప అన్నారు.

స్థానిక హోటల్ యజమానులసంఘం వారు నేటి రాత్రి తమకు సమర్పించిన స్వాగతవిందుకు సమాధానమిస్తూ శ్రీ కదప ఇలా అన్నారు: చాలా హోటళ్లు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన స్థితులను మెరుగుపరచేందుకు, ఎన్నో సూచనలు చేస్తే వాటిని అనుసరించేందుకు సిద్ధంగా వున్నవి. హోటళ్లకు వెళ్లే ప్రజా సీకం రక్షణను, మా సంఘంవారు తెరవెనుకన ఏమి జరుగుతున్నది పరిశీలిస్తుంది. మా 45 రోజుల పర్యటనలో, హోటళ్ల యజమానులు సహకరిస్తున్నారు. మా సంఘంచేసే సలహాలు సూచనలను పాటించేందుకు ఇష్టపడుతున్నారు."

విందు అనంతరం శ్రీ ఎం. మాధవరావు (వెల్‌కమ్ హోటల్స్) శ్రీ కదపకు స్వాగతపత్రాన్ని సమర్పించారు. శ్రీ పి. భోజారావు వందన సమర్పణచేశారు.

హోటళ్ల వర్గీకరణ సంఘం శ్రీ జి. ఆర్. కదప నాయకత్వాన నేడు యిక్కడ మూడు హోటళ్లను సందర్శించింది. ఈ సంఘం వెంట మద్రాసునుండి శ్రీ ఆర్. దరాపు (దాత్ ప్రకాశ్ హోటళ్ల ప్రతినిధి) వచ్చారు. యాత్రికులకు కల్పించబడిన సౌకర్యాలనుబట్టి వర్గీకరించబడిన హోటళ్లు నిర్ణయించబడుతవి.

ఈ హోటళ్ల వర్గీకరణ సంఘం, కేంద్ర ప్రభుత్వానికి సలహా నిస్తుంది.

కార్మిక భీమా వైద్యశాల

మార్కాపురంలో ప్రారంభం

మార్కాపురం, ఫిబ్రవరి 21 : ఇక్కడ ఏర్పాటుచేయబడిన ప్రభుత్వ కార్మికభీమా వైద్యశాలకు ఈనెల 16వ తేదీ రాత్రి ఎయిర్ మార్షల్ సేక్‌బడే సాహెబ్‌గారిచే ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు డా. ఎ. కె. ఎం. బదరుద్దీన్ అధ్యక్షత వహించారు. డా. ఎన్. వేంకటేశ్వర్లు, డా. ఎ. శివారెడ్డి, డా. దాదాజీగ్, డా. బదరుద్దీన్ ప్రభృతులు కార్మిక భీమా వైద్యశాల ఉపయోగములను వివరించారు. కార్మికులు ఈ వైద్యశాల ప్రయోజనాన్ని పాందేవిధముగా సహకరించవలసిదిగా యజమానులను కోరారు. డా. దాదాజీగ్ వందన సమర్పణచేశారు. 18వ తేదీన వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టరు ఈ వైద్యశాలను తనిఖీచేశారు. (స్వ. వి.)

ఇద్దరు కమ్యూనిస్టుల రాజీనామా

ఖమ్మం, ఫిబ్రవరి 21 : ఖమ్మం తాలూకా, ముత్తగూడెం వాస్తవ్యుడు శ్రీ ధర్మపురి రాజారామ్, శ్రీ కణుముల పిచ్చిరెడ్డి అనేవారు కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరులతో (సభలలో వుంటున్న శ్రీ యరసాని జనార్దనరెడ్డి పార్టీతో సంబంధ సాన్నిహిత్యాలను తెగ తెంపులు చేసుకున్నట్టు వకటించారు. రాజకీయంగా కమ్యూనిస్టు పార్టీ దృష్టి దేశరక్షణకు విభిన్నంగా వుండటమే లూ రాజీనామాలకు కారణంగా ఉటంరించబడినది. (స్వ. వి.)

సదరు పాఠశాల రెడ్‌క్రాస్ సంఘం తరపున ఇ. విజయలక్ష్మి, బాలుర పాఠశాల తరపున శ్రీ డి. అప్రజాపం, పాఠశాల కమిటీ కార్యదర్శి శ్రీ ఒ. వి. రమణయ్య నివేదికను సమర్పించారు.

(శ్రీయురులు డి. అప్రజాపం, జంకె రామిరెడ్డి, ఎన్. వేంకటేశ్వర్లు, పాలుట్ల విశ్వనాథరావు, జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి జానీ అబ్దుల్ లతీఫ్, పమ్మారి సుబ్బారెడ్డి ప్రభృతులు ఉపన్యసించారు.

బాల బాలికల వృత్తి, నాటక, పాట్య ప్రదర్శనంతోను, ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఫీస్టింగ్‌లో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. (స్వ. వి.)

పొన్నేకల్లు

పొన్నేకల్లులోని శ్రీ డి. వి. కె. పాపిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కాసు వెంగళరెడ్డి అధ్యక్షతన జరిగినది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ మరికంటి శ్రీ హరిరావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పిస్తూ, రక్షణ నిధికి పాఠశాల నిధులనుండి రు. 5584 లు, ఉపాధ్యాయులు, విద్యార్థులనుండి రు. 180 లు పంపిణీ చేస్తారు. తాడికొండ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ గోగినేని కనకయ్య, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ వి. ఎస్. నారాయణ, బి. డి. వో. శ్రీ పి. సత్యనారాయణరావు (శ్రీ వి. వి. సుబ్బారావు (శ్రీ కొత్తపల్లి వెంకటసుబ్బయ్య, కె. రాజయ్య, శ్రీ డి. శ్రీనివాసరావు, శ్రీమతి రామిరెడ్డిగార్లు ప్రసంగిస్తూ, ఉపాధ్యాయులు రాజకీయాలలో పాల్గొనరాదని, విద్యార్థులు క్రమశిక్షణ సంపాదించుకోవాలని ఉద్బోధించారు. సభలో రక్షణనిధికిగాను రు. 1800 లు శ్రీ వెంగళరెడ్డికి సమర్పించారు. శ్రీ సుబ్బయ్య బహుమతులు పంచిపెట్టారు. శ్రీ పి. శీతారామయ్య వందన సమర్పణ చేశారు.

(స్వ. వి.)

UNION PUBLIC SERVICE COMMISSION

ADVERTISEMENT NO. 8

APPLICATIONS are invited for the undermentioned posts in Parts 'A' and 'B' from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India, subjects of Sikkim or State of Pondicherry and subjects of Nepal or Tibetans who came over to India before 1-1-1962 with intention of permanently settling in India, subject to issue of certificate of eligibility in their favour. **Age limits relaxable for Government servants except where otherwise specified.** Upper age limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond a limit of three years. **Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.** Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post and should be accompanied by self-addressed unstamped envelope for each post at least of size 9" x 4" indicating thereon name of posts for which forms are required. Closing date for receipt of applications with treasury receipt or Crossed Indian Postal Order for Rs. 7.50 nP. (Rs. 1.87 nP for Scheduled Castes and Scheduled Tribes) the 25th March, 1963 (9th April, 1963 for applicants from abroad). Commission may remit genuinely indigent and bona fide displaced persons' fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If, required candidates must appear for personal interview.

PART 'A'

1. One Associate Professor Incharge, Urban Health Centre, Chetla, All India Institute of Hygiene and Public Health, Calcutta. Post temporary but likely to continue. Reserved for Scheduled Castes|Tribes candidate if such suitable candidate available; otherwise treated as unreserved. **Pay:** Rs 1100—50—1400. Higher initial pay to specially qualified and experienced candidate. **Age:**—40 years and below. **Qualifications:** Essential:— (i) A medical qualification included in the First or the Second Schedule or Part II of the Third Schedule (other than licentiate qualifications) to the Indian Medical Council Act, 1956. Persons possessing qualifications included in Part II of the Third Schedule should also fulfil the conditions stipulated in Section 13(3) of the Act. (ii) Postgraduate qualification in Public Health, e.g., D.P.H., (iii) About 7 years' standing in the profession with about 5 years' experience in public health including experience in organisation and administration of Urban and Rural public health work in the field and Health Centres.

2. One Junior Scientific Officer, Central Forensic Science Laboratory, Ministry of Home Affairs. Post temporary but likely to be made permanent. Other things being equal, preference given to Scheduled Castes|Tribes candidate. **Pay:**— Rs. 350—25—500—30—590—EB— 30— 800— EB— 30—830—35—900. Higher initial pay to specially qualified and experienced candidate. **Age:**— 30 years and below. **Qualifications:** Essential:— (i) Master's or equivalent Honours degree in Botany of a recognised University with both Botany and Zoology, for B.Sc. degree OR M.B.B.S. degree. (ii) About two years' experience of working on biological problems in forensic or any other recognised laboratory.

3. Senior Scientific Officer, Grade I, Ministry of Defence. Post temporary, but likely to be retained on permanent basis. **Pay:**— Rs. 700—50—1250. Higher initial pay to specially qualified and experienced candidate. **Age:**— 45 years and below. **Qualifications:** Essential:— (i) Degree in Tele-communication Engineering from a recognised university or equivalent. (ii) About five years' experience in a responsible capacity in the design and development of line communication equipments, with special reference to telegraph equipments. (iii) Experience in the design and development of transistor circuits.

4. Agricultural Engineer, Central Rice Research Institute, Cuttack, Ministry of Food & Agriculture (Deptt. of Agriculture). Post temporary but likely to become permanent. Post reserved for Scheduled Castes candidate, if such suitable candidate available; otherwise treated as unreserved. **Pay:**— Rs. 700—40—1100—50|2—1250. Higher initial pay to specially qualified and experienced candidate. **Age:**—40 years & below. **Qualifications.** Essential:— (i) A degree in Mechanical Engineering or Agricultural Engineering of a recognised university or equivalent. (ii) About seven years' experience in field operations of agricultural machinery and implements and their maintenance. (iii) Adequate experience in testing, designing and production of improved agricultural machinery including experience of work in a modern engineering workshop.

5. One Professor of Sound Engineering in the Film Institute of India, Ministry of Information and Broadcasting. Post temporary but likely to continue indefinitely. The post may be filled on a 5 years' contract basis. Post reserved for Scheduled Caste candidate if such suitable candidate is available failing which treated as reserved for Scheduled Tribes candidate if such suitable candidate is available, otherwise treated unreserved. **Pay:**— Rs. 700—40—1100—50|2—1250. Higher initial pay to specially qualified and experienced candidate. **Age:**—45 years and below. **Qualifications:** Essential:— (i) Degree in Tele-communication Engine

నిజామాబాద్‌లో 12 వేల కడుళ్లతో నూలుమిల్లు

త్వరలో స్థాపన: శ్రీ రామకృష్ణప్రసాద్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 23

12 వేల కడుళ్లతో, రు 50 లక్షల పెట్టుబడితో నిజామాబాద్‌లో ఒక నూలుమిల్లు త్వరలో నెలకొల్పబడుతుందని ఆంధ్రప్రదేశ్ ప్రణుళిక పారిశ్రామికవేత్త శ్రీ ఎస్. ఆర్. వై. రామకృష్ణప్రసాద్ నేడిక్కడ ప్రకటించారు

ప్రకటనలో ఆయన యిలా పేర్కొన్నారు: 'వెంటనే రత్నాంబ టెక్స్‌టైల్స్' అన్న పేరుతో యీ నూలు మిల్లు నెలకొల్పబడుతుంది. 1964 మధ్యలో మిల్లులో నూలు ఉత్పత్తి ప్రారంభమవుతుంది. నిజామాబాద్‌చుట్టూ 50 మైళ్ళ పరిధిలోని నాందేడ్, పర్భని, నిర్మల్, భైన్సా, అదిలాబాద్ ప్రాంతాలలో నండే విధిరకాల పత్తిని ఉపయోగించుకునేందుకూ, సగటున 26 నంబరు ముతకనూలును ఉత్పత్తిచేసేందుకు వీలుగా యీ నూలుమిల్లు రూపొందించబడుతున్నది. రాష్ట్రంలో చేనేత వస్త్రాలు ఎక్కువగా వ్రక్తయంచేయబడే సిరిసిల్ల, కరీంనగర్ నిజామాబాద్‌కు దగ్గర్లోవున్నవి.

ఈ నూలుమిల్లు స్థాపనకై ఏర్పాటుచేసిన కంపెనీ డైరెక్టర్ల బోర్డులో శ్రీయుతులు వి. ఆల్. జి. కె. ప్రసాద్ చల్లపల్లి (మూర్స్, సారథి స్టూడియోస్ డైరెక్టరు), ఎస్. బి. ఎస్. వి. నరసింహరావు (శ్రీ సర్వశ్రీ యమగుర్స్ (శ్రీ సర్వరాయ టెక్స్‌టైల్స్), శ్రీ పర్వరాయ ఎజెన్సీల డైరెక్టరు), ఎస్.ఆర్.వై. రామకృష్ణ ప్రసాద్ (సారథిస్టూడియోస్, సారథిఫిలింస్, కోహినూర్ కన్‌ఫెక్షనరీ లిమిటెడ్‌ల మేనేజింగ్ డైరెక్టరు, చల్లపల్లి మూర్స్), అంధ్రాసెంటిఫిక్ కంపెనీ, ఆంధ్ర (సింటెర్స్) మిమిటెడ్ డైరెక్టరు), ఎస్. రామాచార్ (ఆంధ్రాబ్యాంకు డిప్యూటి చేర్మన్ హిందూస్థాన్ ఐడియల్ ఇన్యూరెన్సుకంపెనీ డైరెక్టరు). కిషన్‌లాల్ వాథం గోయంకా (బీరార్ ఇండస్ట్రీస్ డైరెక్టరు) గార్లు ఉన్నారు."

"నూలు పరిశ్రమలఅభివృద్ధి వరదేందుకు ఆంధ్రప్రదేశ్‌లో సుంచి సౌకర్యాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిటా 1½ లక్షలబేళ్ళ పత్తి పండించబడుతున్నది. రాష్ట్రంలో పండే పత్తి రాష్ట్రంలోనే ఉపయోగించుకోబడటములేదు. అమలులోవున్నా, కలోచలోవున్న ఇరిగేషన్ ప్రాజెక్టులు అమలు జరిగినప్పుడు రాష్ట్రంలో ప్రతివంత్సరం 3½ లక్షల బేళ్ళ పత్తి పండించబడుతుందని అంచనాచేయబడుతున్నది. ప్రస్తుతము రాష్ట్రంలో 14 నూలుమిల్లులు మాత్రమే వున్నవి. వీటి వ్రిటి కడుళ్ళు సుమారు 2 లక్షలుమాత్రమే. పొరుగువున్న మద్రాసు, మహారాష్ట్ర, గుజరాత్‌లలోని నూలు మిల్లుల కడుళ్ళు చాలా ఎక్కువ. మద్రాసు రాష్ట్రంలో నిత్యం ముత్తూరు లేక మధురలలో ఒక్క యాజమాన్యంక్రిందవున్న కడుళ్లకంటే కూడా, ఆంధ్రప్రదేశ్‌లోని నూలుమిల్లుల మొత్తం కడుళ్లసంఖ్య తక్కువ. చేనేత పరిశ్రమలో ప్రధానస్థానాన్ని ఆక్రమించిన ఆంధ్రప్రదేశ్‌కు 10 లక్షల పౌనుల నూలు వాడుకునే స్తోమతవుంది. అయితే రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే నూలుమాత్రము 3 లక్షల పౌనులు మాత్రమే. రు 12 కోట్ల విలువ చేసే తక్కిన 7 లక్షల పౌనులనూలును ఆంధ్రప్రదేశ్ యితర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకుంటున్నది. ఫలితంగా ఒక బేలునూలు కరీదుకు రు 20 లు రవాణాఖర్చులు తగుల్తున్నవి. నూలుకు గిరాకీ దినదినానికీ పెరుగుతున్నది."

సైనికశక్తిని పటిష్టం చేసుకునే చర్యలు

రాజ్యసభలో సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20: ఉత్తరోత్తరా చైనీయుల దాడిని ఎదుర్కొనగలిగేందుకు పదాతి, వైమానిక బలాలను పటిష్టం చెయ్యాలన్నదే నేడు రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంమీద జరిగిన చర్చలో ప్రధానమైన సూచనగా కనిపించింది.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ అజీర్ ఆలీఖాన్ రాష్ట్రపతికి కృతజ్ఞతలర్పే తీర్మానంమీద చర్చను ప్రారంభిస్తూ, కొలంబో ప్రతిపాదిత సమ సంపూర్ణంగా చైనా ఆమోదించకపోతే ఆ దేశంతో మంతనాల ప్రసక్తే లేదంటూ చేసిన సూచనను కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్త అంగీకరించారు.

భారతదేశం తన తటస్థ విధానాన్ని విడవాడకుండా, సైనికశక్తిని పటిష్టం చేసుకునేందుకు అన్ని మిత్రరాజ్యాల సహాయం విని వినియోగించుకోవాలని కాంగ్రెసు సభ్యులు స్థానంగా విజ్ఞప్తి చేశారు.

చైనీయుల సవాలును ఎదుర్కొనడానికి ప్రభుత్వం ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో కూడా దేశాన్ని సమాయత్తం చేయలేక పోయిందని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీదయాభాయ్‌పటేల్. మరికొందరు ఇతర ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

కొంబో ప్రతిపాదనలను చైనా దాదాపు తిరస్కరించి ఉండటం దృష్ట్యా, భారత ప్రభుత్వం "యుద్ధలక్ష్యాల"మేమిటో స్పష్టంగా ఒక ప్రకటన చెయ్యాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. డి. మణి మానితవారు. చైనీయుల దురాక్రమణను ప్రతిఘటించడానికి తటస్థ విధానం సరిపోదని, దాన్నే "ప్రపంచ రాజ్యాలమైత్రి"కి తోడ్పడగలవిధానాన్ని అనుసరించాలనీ కూడా ఆయన చెప్పారు.

తటస్థ విధానానికి "అనవసరమైన ప్రాముఖ్య" ఇస్తున్నందుకు ప్రజాసోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ వివరం వెల్లడించారు. భారతదేశంమీద దండయాత్రచేసిన దేశానికి ఈవిధానం వర్తించదన్నారు.

ఉప ఎన్నికలలో ప్రచారపు హక్కులు

రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: దేశంలో ఎంతో జరుగనున్న ఉప ఎన్నికలలో ఆయా రాజకీయ పక్షాలు అత్యవసర పరిస్థితిద్వారా ప్రభుత్వాన్ని విమర్శించవచ్చునా, రాదా అన్న ధర్మసందేహంపై రాజ్యసభలో నిన్న ప్రశ్నలు వచ్చాయి

ఈ ఎన్నికలు జరుగుతాయని న్యాయశాఖ ఉపమంత్రి సభలో ఒక ప్రకటనచేశారు. దానిపై ఈ ప్రశ్నలు వచ్చాయి. ఈ అత్యవసర పరిస్థితిలో ఎన్నికల ప్రచారం సందర్భంలో పౌరహక్కులకు యేమీ భంగం వుండిదుగదా అని (శ్రీ వి. డి. మణి, ప్రధానమంత్రిని ప్రతిపక్షాలు విమర్శించడం దేశరక్షణ నిబంధనల క్రిందకు వస్తుందా అని (వాజపేయి ప్రశ్నించారు.

ఉపమంత్రి శ్రీ మిశ్రా సమాధానం ఇస్తూ "ఇది న్యాయశాస్త్ర సంబంధమైన ప్రశ్న" అన్నారు. పౌరహక్కులకు, ఎన్నికలలో ప్రచార స్వాతంత్ర్యం ఈ రెంటికీ తేడావున్నదని, ప్రభుత్వాన్ని విమర్శించడం విషయమై రక్షణ నిబంధనలు స్పష్టంగా వున్నాయిని ఆయన చెప్పారు.

కోయంబత్తూరులో రక్షణ నిధికి 170 వేలు

కోయంబత్తూరు, ఫిబ్రవరి 23: కోయంబత్తూరు బట్టల మిల్లులవారు మిల్లులోని కార్మికులు కలిసి రక్షణనిధికి గాను 17 వేల రూపాయలు నేడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్‌కు సమర్పించారు.

భారత్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: భారత్‌లో ఆస్ట్రేలియా హైకమిషనర్‌గా సర్‌జేమ్సు స్పాన్‌సోల్ నియమించబడినారు. పరిగిన మూడేళ్లుగా సర్ జేమ్సు; సమితి ఆస్ట్రేలియా శాశ్వత ప్రతినిధిగా పనిచేస్తున్నారు.

సోషలిస్టు కలయిక

అశోక్ మెహతా షరతు

అల్లాహాబాదు, ఫిబ్రవరి 23: సోషలిస్టులోను, ప్రజాసోషలిస్టులలోను ఉభయ పక్షాల కలయికనుగూర్చిన ఆసక్తి వున్నదని, అయితే అది కుదరడానికి సహేతుకమైన ప్రాతిపదిక వుండాలని ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక మెహతా నేడు ఇచ్చట విశదంచేశారు.

సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని అనుసరించి రెండుపార్టీల కలయికజరుగుతుంటే, అ స్వాగతించదగినదే అన్నారేగాని, చేరిపోవడం మాత్రమే వుంది, కాబట్టి ఎటువంటి పక్షాల కలయిక కావాలనుకుంటే, సంయుక్త సోషలిస్టుపక్షం అనుసరించగల కార్యక్రమం ఏమిటో తెలియవలసి వుంటుంది అనిగూడ ఆయన అన్నారు.

ఈ రెండుపార్టీల కలయికకు భారతపూర్‌లో జరిగిన సోషలిస్టు పార్టీ మహాసభ ఒకసారలు పెట్టిందని, అది ఆ సోషలిస్టు పార్టీ కార్యక్రమాన్ని ఆమోదించడం అని, కాని ఆ కార్యక్రమంలో పాతబడి పోయినవి.

నెల్లూరు జిల్లాలో:

కమ్యూనిస్టుల తుంటరి చర్యల అరికట్టేందుకు తగిన చర్యల

జిల్లా రక్షణసంఘ సభలో కలెక్టరు హామీ

(స్వదేశ విశేషం)

నెల్లూరు, ఫిబ్రవరి 20: కమ్యూనిస్టుల తుంటరి చర్యల నరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోబడుతుందని నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ మొన్న యిక్కడజరిగిన జిల్లా ప్రజా రక్షణసంఘ సమావేశంలో చెప్పారు.

రక్షణసంఘసభ్యుడు శ్రీ పి. రాఘవయ్య, బారియ రక్షణనిధి సేకరణోద్యమాన్ని విమర్శిస్తూ, కొవ్వూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీసంఘం వేసిన కరపత్రాన్ని తమదృష్టికి తేగా కలెక్టరు స్పందించి చెప్పారు. ప్రజలలో అసంతృప్తిని కల్పిస్తూ యుద్ధక్రమానికి కమ్యూనిస్టు అవరోధాలు కల్పిస్తున్నారని శ్రీ వి. రాఘవయ్య చెప్పారు.

కలెక్టరు శ్రీ రాజగోపాల్ మాట్లాడుతూ యింకా యిలా చెప్పారు. కమ్యూనిస్టుల కరపత్రములో వారి దురుద్దేశ్యమే వ్యక్తమవుతుంది.

ఇన్నాళ్ళు చాలుమాటుగా అరుగుచుండిన కమ్యూనిస్టులు తిరిగి ప్రచారంలో ఎదేదుకు ప్రయత్నిస్తున్నారని యీ కరపత్రం వల్ల మనకు తోచుతుంది.

జిల్లాలో రక్షణనిధి సేకరణ పూర్తిగా, వచ్చికింగాఇస్తే ఎమౌతుంది? అంటే గానీ కరిగిమైన, నిర్దయాత్మకమైన చర్యమం కాదు. ప్రజలపై ప్రభుత్వం ఏ విధంగా వత్తిడి పుండదని నోరు విప్పుతున్నారు. వత్తిడి గనుక కష్టపడుతున్నవారి విషయంలో రాయితీలు ఇవ్వవలసిందిగా అడగడం కేవలం యిచ్చాన కూడా. ప్రజాసహకారంలో ఏమీ చందాయతీ అధ్యక్షులను యీ ఉద్యమం లోకి తేవలసినది.

జిల్లాలో రక్షణనిధి సేకరణ విషయంలో ముఖ్యమంత్రిగారి ఆశాభంగం కల్గింది. నిధి సేకరణకు అధిక ప్రాధాన్యమిచ్చి, ప్రత్యేక సహించాలని మిమ్మల నందరిని కోరుతున్నాను ఈ నెలఖరుకు జిల్లాకు నిర్ణయించిన రక్షణ నిధి మొత్తం వసూలవుతుందని ఆశిస్తున్నాను. నిధి సేకరణకు ఆంధ్ర నవిలాలయం సాంస్కృతిక సంఘం వారిచే నాటకం ప్రదర్శింపజేయాలనే ప్రతిపాదన వున్నది."

శాసనసభ్యుడు శ్రీ ఆనెం సంజీవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ సమితులకు చెందిన విస్తరణ శాఖాధికారులందరి సేవను రక్షణ నిధి సేకరణకు వినియోగించుకోవాలని సూచించారు..

చంద్రారాజేశ్వరరావు విమర్శ

జాతీయ రక్షణనిధికిగాను అధికారులు ప్రజలనుండి విరాళాలు తప్పనిసరిగా బలవంతంగా వసూలు చేస్తున్నారని, అలాంటి వసూళ్లు న్యాయవిరుద్ధమని, అందువల్ల దేశ రక్షణకు ప్రజల ఉత్సాహం క్షీణించి పోతుందని ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ చంద్రా రాజేశ్వరరావు నిన్న యిక్కడ బహిరంగసభలో విమర్శించారు.

శ్రీ రాజేశ్వరరావు యింకా యిలా అన్నారు దుర్భర కృషికి ధనికులు సహకరించడములేదు రక్షణ కృషికిగాను తమ సంపదలో కొంతభాగం ధనికులు తప్పనిసరిగా వదలుకునేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దేశంలో కొన్నిప్రతిపక్షాలు నెహ్రూ ప్రభుత్వాన్ని కుంద్రదడుదానికి కుట్రపన్నుతున్నాయి: ప్రజాస్వామ్యం స్థానే నియంతృత్వాన్ని నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ దేశాభిమానులు పరిరక్షణగా ఎప్పుడూ నడుచుకోలేదు. దేశరక్షణను, స్వాతంత్ర్యాన్ని హృదయపూర్వకంగా ఒప్పుకుంటున్నది. కాని రక్షణకు అవసరమైన సహకారాన్ని నమకూరుస్తున్నది తనిషయంలో కమ్యూనిస్టుపార్టీ విభేదించింది." కేంద్ర దబడ్జెట్ ప్రతిపాదనల విషయం పేర్కొని, వాడకం పరికరాలపై ఎక్సైజు సుంకాలు, పన్నులు విధించటమేయటానికి ఆక్షేపణను తెల్పారు. నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. శంకరయ్య సభకు అధ్యక్షత వహించారు.

కాశ్మీర్ భవితవ్యం: లోక్‌సభలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21: కాశ్మీర్ భవితవ్యానికి ముప్పుతెచ్చివేసే పత్రికలకు లోనవరాదని నేడు లోక్‌సభలో కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీల సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రపతి ప్రసంగంమీద రెండవరోజు జరుగుతున్న చర్చసందర్భంలో మాట్లాడుతూ మత్రవనికి లేని భారతదేశం విధానానికి, జాతీయతకు కాశ్మీర్ చిహ్నమని, దాని విషయంలో సమాలోచనలు జరిపేందుకు ఉద్యోగులేదని వీరు సూచించారు.

కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్‌మహమ్మద్ నేటి సాయంత్రం ప్రధాని శ్రీ నెహ్రూతో కలుసుకుని సుమారు ఒకగంటసేపు సంప్రదింపులు జరిపారు.

అడక్ సరిహద్దుగూర్చి, కాశ్మీర్ సమస్యపై భారత-పాకిస్తాన్ చర్చలనుగూర్చి వీరి సమాలోచనలు జరిపారని తెలిసింది.

అంతకుముందు శ్రీ గులామ్ మహమ్మద్ ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుసేన్‌తోనూ, గనులమంత్రి (శ్రీ కె. డి. మాలవీయాలతోనూ చర్చలు జరిపారు.

మార్చి 4 న సువర్ణ నియంత్రణంపై చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22: మార్చి 4 న లోక్ సభలో సువర్ణ నియంత్రణ విధానంపై చర్చ జరుగుతుంది.

వరంగల్‌లో ఏప్రిల్ నుండి ఆక్ట్రాయ్ పన్నులు

పురపాలక సంఘం తీర్మానం

వరంగల్, ఫిబ్రవరి 21: వచ్చే ఏప్రిల్, నుండి వరంగల్లులో ఆక్ట్రాయిపన్ను వసూలు చేయాలని నిన్న పాలకమండలి పురమందిరంలో జరిగిన వరంగల్ పురపాలకసంఘ సర్వసభ్యసమావేశం తీర్మానించింది. సమావేశానికి (శ్రీ పి. ఉమారెడ్డి అధ్యక్షత వహించారు.

మొత్తం 34 గురు సభ్యులలో 16 గురు సభ్యులు ఆదినుండి చివరవరకూ, ముగ్గురు సభ్యులు ఆఖరుదశలోను సమావేశానికి హాజరైనారు. సభ్యులందరూ వర్సులో పాల్గొన్నారు. (శ్రీ కె. విఠల్‌రావుతప్ప మిగిలిన వారంతా పన్ను అమలుకుతేవాలని వాదించారు.

(శ్రీ విఠల్‌రావు చర్చలో పాల్గొంటూ ఆక్ట్రాయిపన్ను విధింపు వాయిదా వేయాలన్నారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు —

"దేశంలోఉన్న ఆర్థిక పరిస్థితిని వర్ణకవర్గాలపైన ఎక్కువబరువు, భారమూ పడినది. కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఎక్సైజుడ్యూటీ, అమ్మకంపన్నులాంటి పన్నులలో 75 శాతం పెంచుతున్నవి. ఇక పురపాలకసంఘంకూడా 'ఆక్ట్రాయిపన్నులు ప్రారంభిస్తే వ్యాపారం తగ్గిపోతుంది. వరంగల్లు దరిదాపులలో మున్సిపాలిటీలు లేవు. సమీపంలో ఉన్న ఘణపురం, పానగల్ వర్తిపంటి ముఖ్యగ్రామాలలో ధాన్యవర్తకం జరుగుతుంది. ఈ పన్ను విధింపువల్ల ఈ నగరానికి రావలసిన ధాన్యం వగైరా పైగ్రామాలకు తరిలి భారతదేశ పౌర్వం వెళ్లిపోయింది."

"ఇటీవల బ్రూనీలో కొంత గొడవ జరిగింది. మిలేసియా యేర్పాటుకు అనుకూలంగాను, ప్రతికూలంగాను కూడా ప్రబల మైన అభిప్రాయభేదాలు వ్యక్తమయ్యాయి."

సమితి కార్యదర్శి ఈ మధ్య ఆ ప్రాంతాన్ని సందర్శించి వచ్చారని, క్రమబద్ధంగాను, శాంతియుతంగాను (ఓటన్‌నేర అధికారం బదిలీచేయించే విషయంలో అయిన ఆసక్తి చూపుతున్నారని ప్రధానమంత్రి చెప్పారు: "సమితి కార్యదర్శి జరుపుతున్న ఈ కృషి ఫలప్రదం కాగలదనీ, ప్రస్తుతం నెలకొనివున్న ఉద్రిక్తత ఉపశమిస్తుందనీ ఆశిద్దాం" అని కూడా ఆయన అన్నారు.

వెళ్ళవచ్చు. అందువల్ల నగరంలో వ్యాపారం దెబ్బతిని పోగల ప్రమాదం లేని వార్యంగా ఏర్పడుతుంది కాబట్టి ప్రస్తుతం పన్ను నిధింపును నేను వ్యతిరేకిస్తున్నాను. అంటగా ఏ పన్ను చెల్లించవలసినా అభరున ఆధారం సామాన్యుడైన కొనుగోలుదారు తలపైనపడగని మరొకవిధంగా కాదు. ఆక్ట్రాయి పన్ను ఎక్కువగా బాధపడేది మధ్యతరగతి జనమే. ఈ తరగతి జీవనప్రమాణానికి ఆటంకం కల్గిస్తే మరి పెరగదేదు. అలా టప్పుడు మనం కొంతభరువుపెట్టి వారిని కృంకదీయటం న్యాయంకాదు. కనక పన్ను రాయిదా వేయవలసిందిగా కోరుతున్నాను."

సమావేశ ప్రారంభంలో పురపాలక కార్యనిర్వాహణాధికారి శ్రీ రామకృష్ణయ్యచౌదరి ప్రసంగిస్తూ, ఈ పన్ను నిబంధనలు, వాణిజ్య మండలి విజ్ఞప్తుల ననుసరించి తగు మార్పులు చేసి అమలుకు వీలు కల్పించబడిన దన్నారు ఈ పన్నువల్ల పురపాలక సంఘ ఆదాయం రు 6,00,000 లు అదనపురాబడి చేకూరుతుందని నిర్వహణ ఖర్చు రు 1,75,000 అవుతుందని అంచనా అన్నారు.

పురపాలక సంఘాధ్యక్షులు (శ్రీ పి. ఉమారెడ్డి ప్రసంగిస్తూ ఒక్కరు తప్ప మిగిలిన అందరూ పన్ను నిధింపును సమర్థించటం వల్ల హర్షాన్ని వెల్లడించారు. వెనకబడిన పోట్ల అవసరమైనంత అభివృద్ధిని కొనసాగించాలంటే నగరాదాయం పెంచుకోవలసి తప్పదు. పన్నులు చెల్లించటానికి ప్రజలు బాధపడతారనుకుని ఏ నిధిపన్నే ఎటువంటి అభివృద్ధిలేని ఆరోగ్యస్థితిలో అంతకన్న అనేకరెట్లు ఎక్కువగా బాధపడతారు. ప్రజలకు ఈ వాస్తవ పరిస్థితిని స్పష్టీకరించవలసి బాధ్యత ప్రజాప్రతినిధులమైన మనపైన కంటుంది. జనాభా విషయంలో మన నగరం విజయవాడ జనాభాకు దరిదాపుల్లో ఉంటుంది. కాని విజయవాడ ఆదాయం 80 లక్షలుకాగా, మన ఆదాయం 11 లక్షలే ఆదాయాన్ని అభివృద్ధిని సాధించటం మన విధి" అన్నారు. (స్వ. వి.)

మహమ్మదాపురం మంచినీటి పథకం అమలు ప్రారంభం

దొడ్లశేషారెడ్డి పాఠశాల సైన్సు లేబొరేటరీ భవనానికి శంకుస్థాపన

నెల్లూరు, ఫిబ్రవరి 23: ఇళ్ళకుడికి 30 మైళ్ల లోని మహమ్మదాపురంలో 'దొడ్ల శేషారెడ్డి హయ్యర్ సెకండరీ పాఠశాల సైన్సు లేబొరాటరీ' భవనానికి మొన్న జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రశేఖర రెడ్డి శంకుస్థాపన చేశారు.

(గ్రామీణ మంచినీటి పథకమునకు "దొడ్డ శంకరమ్మ హాస్టల్" ఆవరణలో కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ శంకుస్థాపన చేశారు.

పాఠశాల భవనమును జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. చంద్రశేఖరరెడ్డి, జిల్లా కలెక్టరు (శ్రీ ఎం. వి. రాజగోపాల్, శాసన సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి గారు (శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి స్వాగతం పలికారు. పాఠశాల సైన్సులేబొరేటరీ రు 40 వేల కిమ్మతు చేస్తుందని అంచనా, ఎ. సి. సి. స్కూటు విద్యార్థుల సైనిక వందదాన్ని కలెక్టరు స్వీకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ అర్. హనుమంతరావు కలెక్టరుకు ఉపాధ్యాయులను పరిచయము చేశారు.

ఈ సందర్భంగా హైస్కూలు ఆవరణలో శ్రీ ఎన్. చంద్రశేఖరెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. శ్రీ ఆనం సంజీవరెడ్డి కలెక్టరు కృషిని ప్రశంసిస్తూ యిలా ప్రకటించారు: కలెక్టరు ప్రజలలో కలిసి యుద్ధ నిధికి డబ్బు వసూలుచేస్తూ, ప్రజలకు ఆరోగ్య విషయాలు, వారి ధనను ప్రబోధిస్తున్నాడు. మనకు లభించిన స్వాతంత్ర్యమును నిలుపుకొనుటకు వారానికి 4 రోజులు భోజనముచేసి, మిగతా రోజులలో మిగిలిన డబ్బును రక్షణనిధికి యిన్నారు. కొవ్వూరు తాలూకాకంటే అత్మకూరు తాలూకా రక్షణ నిధికిఅధికముగాధనసహాయంచేయాలి శిబిరాలలో బాధపడుతుండే యుద్ధనిధికి పెద్దయెత్తు నుంచి వస్తుందని కమ్యూనిస్టులు ప్రచారం చేస్తున్నారు.

వారితోపాటుకొందరుకాంగ్రెసువాదులు కూడ అలాగే అంటున్నారు. మన ప్రభుత్వము శాంతముగా నుండనలేనన్న యుద్ధనిధికి సహాయము చేసి, దేశప్రతిష్ఠను పెంపొందించవలెను."

(శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి చేయుచున్న దాన వితరణము శ్రీ ఆనం సంజీవరెడ్డి కొనియాడారు.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు (శ్రీ ఎస్.చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ, ప్రావిజెంటుఫండు నుండి రు 1 లక్ష విద్యుచ్ఛక్తి కార్యక్రమమునకు వినియోగించుటకు అంగీకరించియున్నామని, దానికి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, (ఆనం సంజీవరెడ్డి గార్లు విశేషమైన కృషిచేయుచున్నారని అన్నారు. జిల్లాలో రు 30లక్షలు వసూలు చేయవలసివుంటే రు 15 లక్షలు మాత్రమే వసూలయినదని. అనుకొన్న మొత్తము వసూలు చేసినప్పుడే శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి పెరిగి, మన కార్యక్రమములు నిర్వహించనని కోరుటకు పాక్కులకు గుతుందని అన్నారు. కలెక్టరు నూటాడుతూ, ఉత్కూరు తాలూకా చేబ్రోలు సమితిలో ఉమ సేవకులైన శ్రీ ఆనం సంజీవరెడ్డి, దానకర్ణ శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి వుండుట మీ భాగ్యమన్నారు. అంతకుముందు చేబ్రోలు సమితి బి. డి. ఓ. శ్రీ కామేశ్వరరావు స్వాగతం చెబుతూ, బ్లాకులు చేసిన పనులను వివరించారు. దొడ్ల శేషారెడ్డి హయ్యర్ సెకండరీ హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ అర్. హనుమంతరావు స్కూలు స్పెషల్ ఫండునుండి రు 1116 లు, చేబ్రోలు సమితి బి. డి. ఓ. శ్రీ కామేశ్వరరావు సమితి సభ్యుల బత్తాలు రు 500 లు రక్షణనిధికి విరాళంగా సమర్పించారు. మంచినీటి పథకమునకు శంకుస్థాపన చేయుటకుపయోగించిన తాపీ చేంచేయగా దానిని శ్రీ బాలి పిచ్చిరెడ్డి రు 116 లకు కొని, ఆ తాపీని చేబ్రోలు సమితికి యిచ్చారు.

సభలోగలకు శ్రీ దొడ్ల సుబ్బారెడ్డి గొప్పవందు చేశారు. (స్వ. వి.)

ప్రస్తుతస్థితిలో సహకార సేద్యమే రైతుకు శరణ్యం

రాజకీయాలు లేకుండావుంటే ఈ పద్ధతి జయప్రదం కగలదని శ్రీ డే వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ప్రస్తుత పరిస్థితిలో చిన్నరైతులకు, భూమిలేని కర్షకులకు సహాయం చేయడానికి సమష్టి సహకార సేద్యంకన్నా వేరు మార్గం లేదని కేంద్ర సమాజసంక్షేమశాఖామంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు విశదం చేశారు.

రాజకీయాలు దూరకుండా చూస్తూ, ఇట్టి సహకారసంఘాలకు సరియైన సహకారాన్ని ఇవ్వడానికి ప్రయత్నిస్తూ, అదనుకు సహాయం చేస్తూ వుంటే, ఇవి బాగా పని చేస్తాయని గడిచిన రెండుమూడు అనుభవంవల్ల తేటతెల్లమైందని గూడా ఆయన తెలియజేశారు.

జాతీయ సహకార వ్యవసాయ సలహాసంఘం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ డే ఈ అభిప్రాయాలు అభివ్యక్తం చేశారు.

శ్రీ ఎస్. కె. డే ఈ సందర్భంలో ఇంకా ఇట్లా అన్నారు: దేశంలో ప్రవర్తిల్లుతున్న జరిస్థితులలో ఈ సహకార సేద్య పద్ధతి దివ్యమైన పరిష్కార మార్గంగా పనిచేస్తుంది. పనిభా పెరుగుదలను అరికట్టడం అంతతేలిక అయిన విషయంకాదు. పరిశ్రమలలో యాంత్రిక పద్ధతులు, సాంకేతికప్రక్రియలు అధికం అయిపోతున్నాయి. అంతువల్ల పరిశ్రమల మూలంగా నిరుద్యోగాన్ని నివారించడం సాధ్యమయ్యే విషయం కాదని తెలుస్తున్నది. ఇప్పుడు సమష్టి సేద్యం ఒక్క వ్యవసాయానికే నియమితమైవుండదు. వ్యవసాయ పరిశ్రమలకుగూడ ఆధారభూతం అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ఎన్నోవ్యవహారాలను సహకార ప్రాతిపదికను నిర్వహించడానికి వీలవుంది. కోళ్ళ పెంపకం, చేపల పరిశ్రమ, వ్యవసాయ పదార్థాల తయారు, గృహ పరిశ్రమలు వీటి నన్నింటిని సహకార పద్ధతుల ద్వారా నిర్వహించ వచ్చు.

ప్రభుత్వం అధీనంలో వున్న బంజరు భూములను సహకార వ్యవసాయ క్షేత్రాలుగా భద్రి, వాటిలో భూమిలేని రైతాంగానికి పునరావాసం సంకల్పించవచ్చు."

మలేసియా ఏర్పాటు పట్ల భారత్ హర్షం

లోక్ సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 మలేసియా ఏర్పాటువల్ల భారతదేశం హర్షం వెల్లడిస్తోందనీ, ఈ సమాఖ్య నిర్మాణంవల్ల కొన్ని అధీన ప్రాంతాలకు స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారం లభించేవకాశం ఉండటమే ఇందుకు కారణమనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

మలేసియా సమాఖ్య ఏర్పాటు విషయమై ప్రస్తుతం ఆ ప్రాంతంలో నెలకొనివున్న ఉద్రిక్తతను తగ్గించడానికి సమితి కార్యదర్శి జరుపుతున్న ప్రయత్నాలు ఫలప్రదం కాగలన్న ఆశాభావం కూడా ఆయన వ్యక్తం చేశారు.

(శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానంగా ప్రధాన మంత్రి ఈ ప్రకటన చేశారు

శ్రీ నెహ్రూ తమ జవాబులో ఇంకా ఇలా అన్నారు: "మలేసియా సమాఖ్యలో మలయా, సింగపూర్, బ్రూనీ, సారవాక్, ఉత్తర బోర్నియో ఉంటాయి. 1962 సెప్టెంబరు మాసంలో జరిగిన కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో దీన్ని సమర్థించాలని వచ్చింది. ఈ అధీన ప్రాంతాలకు స్వాతంత్ర్యం సార్వభౌమాధికారం లభిస్తాయన్న భావంతో భారతదేశం హర్షం వెల్లడించింది."

"సమితి కార్యదర్శి జరుపుతున్న ఈ కృషి ఫలప్రదం కాగలదనీ, ప్రస్తుతం నెలకొనివున్న ఉద్రిక్తత ఉపశమిస్తుందనీ ఆశిద్దాం" అని కూడా ఆయన అన్నారు.

రాజధాని వార్తలు

స్వర్ణనియంత్రణ నిబంధనలు

గరిష్ట పరిమితి ఏర్పాటు చేయాలని యం. పి. సూచన

హైదరాబాద్, ఏప్రిల్ 21: స్వర్ణనియంత్రణ నిబంధనల ప్రయోజనము పరిమితమైనప్పటికి నిబంధనలు కాలానుగుణముగానే వున్నవని పార్లమెంటు సభ్యులు శ్రీ పి. లక్ష్మీదాసు

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఫిబ్రవరి 18 న పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగించారు. డా॥ రాధాకృష్ణ, ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్, లోక్‌సభ సభాపతి సర్దార్ హుకుంసింగ్ ఊరేగింపుగా పార్లమెంటు భవనానికి వెళ్లుతున్నప్పటి దృశ్యం.

వ్యాపారాభివృద్ధికి అనువుగా లారీలకు రాష్ట్రవ్యాపిత పర్మిట్లు

అనంతపురంసభలో రాష్ట్రీ మోటారు రవాణా ఆపరేటర్ల విజ్ఞప్తి

రాజధానినుంచి జిల్లాకేంద్రాలకు బస్సుసర్వీసులకు సూచన

అనంతపురం, ఫిబ్రవరి 16:

ఆంధ్రప్రదేశ్‌లో రైలుమార్గాలు తక్కువగావున్నందున, రాష్ట్రంలో వర్తక వాణిజ్యాభివృద్ధికిగాను లారీ సర్వీసులను ప్రోత్సహించాలని, ఇందువలన రైల్వేలకు పోటీ అనే సమస్య వుండదని, ఇందుకుగాను రాష్ట్రవ్యాపితపర్మిట్లను లారీలకు ఇవ్వాలని రాష్ట్రీ మోటారురవాణా ఆపరేటర్స్ 13-వ మహాసభలో రాష్ట్రీ మోటారు యూనియనుల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ వై. రామబ్రహ్మం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

బస్సు సర్వీసుల జాతీయీకరణ పేరుతో పొట్టివంగా నడిపే చిన్న ఆపరేటర్ల సర్వీసులను నిర్మూలించడంకంటె వైదిరాబాద్ మంచి తిరుపతి, మద్రాసు, అనంతపురం, బెంగుళూరు, కడపవంటి దూరప్రాంతాలకు ఎక్స్‌ప్రెస్, డీలక్సు బస్సులు నడిపినప్పుడు రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు మంచిలాభం రాగలదని ప్రయాణీకులకు సౌకర్యం ఉంటుందని కూడా ఆయన సూచించారు. జాతీయం చేసిన బస్సు సర్వీసులు పటిష్ఠంగా నడపడానికిగాను రోడ్డు రవాణా సంస్థను విశేష్ కరణచేసి, రెండు, మూడు జిల్లాలకు ఒక సహకార రోడ్డు రవాణా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం మంచిది కాగలదని కూడా చెప్పారు. శ్రీ రామబ్రహ్మం తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:—

"మద్రాసు, మహారాష్ట్ర రాష్ట్రములలో పోల్చినప్పుడు మన రాష్ట్రములో లారీలు ఎక్కువగా ఉన్నవి. కారణము రోడ్డు తక్కువ. మన్నులు ఎక్కువ. ప్రభుత్వ విధానములో స్వల్పమార్పులు కావలసియున్నవి. ఆంధ్రరాష్ట్రములో లారీలకు మొన్న మొన్నటివరకూ ఒకటి రెండు జిల్లాల పర్మిట్లే వున్నవి. పది సంవత్సరములనుంచి మేము రాష్ట్రీ వ్యాపితపు (స్టేటు) పర్మిట్లు ఇవ్వవలసినదిగ ఆందోళన చేస్తున్నాము. ఇక్కడ రైల్వే లైనులు బహుకొద్ది కాబట్టి వాటికి పోటీ వుండేదిలేదు. కాని, ప్రభుత్వమువారు అలా పర్మిట్లు ఇవ్వలేదు. నాల్గు అయిదు నెలల క్రిందటకూలో జోసర్ పర్మిట్లుకు అంగీకరించినారు. రాష్ట్ర వ్యాపిత పర్మిట్లు ఇస్తేనే గాని ఈ లారీలకు ఉపయోగములేదు. దీనివలని రాష్ట్ర ప్రభుత్వపు ఆదాయము పెరుగుతుంది. కాని, సమ్మతి ఏమీలేదు. శ్రీ కామరాజనాడార్ ఈ విషయమై శ్రద్ధ తీసికొని రాష్ట్ర వ్యాపిత పర్మిట్లను మద్రాసు రాష్ట్రములో అన్ని లారీలకు ఇచ్చుటకు సమ్మతించిరి. ఆంధ్ర రాష్ట్రములో అన్ని లారీలకు కూడా ఇలా పర్మిట్లు ఇవ్వవలసినదిగ కోరుచున్నాము.

అంతర్రాష్ట్రీయ సర్వీసులు:

"ఆంధ్ర—మద్రాసు రాష్ట్రాలమధ్య ఎక్కువ అంతర్రాష్ట్రీయ రవాణా వ్యాపారము లారీల మీదనే జరుగుతుంది. ఆంధ్ర దెల్లా జిల్లాల నుంచి 5, 6 లక్షల టన్నుల బిడ్యం మద్రాస్ కేరళ రాష్ట్రాలకు రవాణా అవుతుంది. నెల్లూరునుంచి మైకా, గుంటూరు జిల్లానుంచి పొగాకు, కడపనుంచి పసుపు, ధాన్యాలూ చిత్తూరునుంచి పాడెన్నో ప్రాడ్యుసులూ, పరిసర జిల్లాలనుంచి జనరాలు, బైరటీస్, ఖనిజాలు మద్రాసు పోర్టుకు రవాణా అవుతాయి. ఆంధ్ర జిల్లాలలోని లారీల ద్వారా ఈ సరుకులు రవాణా అవుతాయి. ఈ సరకుల ఉత్పత్తిదారులు మద్రాసుకు అర్జీలు ఇచ్చి, లారీలు తెప్పించుకొనేరు. అదిచిన్నదం కూడాను. మద్రాసు ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటువారు, ఆంధ్ర లారీలకు మద్రాసు వచ్చుటకు పర్మిట్లు నిరివినా ఇవ్వనపోవుట శోచనీయము. మద్రాసు—ఆంధ్ర ప్రభుత్వాలు అంగీకరించిన ఎగ్రిమెంటులోవున్న మేరకు కూడా మద్రాసు ప్రభుత్వమువారు సెకండరీ పర్మిట్లు ఇచ్చుట లేదు. మద్రాసు పర్మిట్లు లేకపోవుటవలన, రాష్ట్రపు రవాణావలని ఆదాయము నడిపోవుచున్నది. ఈ విధముగానే ఆంధ్ర—ఒరిస్సాల మధ్య రెండు సంవత్సరములనుంచీ చేరీలుగనే వున్నది. విశాఖపట్నంకేవుకుంచీ ఒరిస్సాకు ఎక్కువ సరుకులు వెడతాయి. ఒరిస్సానుంచి ఆంధ్రకు వచ్చే రవాణా సరుకులు తక్కువ. కావున ఆంధ్రలోని లారీలకు ఎక్కువగా ఒరిస్సాకౌంటర్ పిగ్నేచర్ పర్మిట్లు కావాలి. రెండు సంవత్సరాలనుంచి పెండింగులోనున్న ఈ సమస్యను కూడా త్వరగా తేల్చగలందులకు ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఆంధ్ర—వైజాగుల మధ్య కూడా రవాణాశాఖ చిక్కులు ఎక్కువగా ఉన్నాయి. ఆంధ్ర—బొంబాయి పర్మిట్లుగల బండ్లు వైజాగులోని ముప్పదివెళ్లు రోడ్డు నుండా వెళ్ళవలెను. అందుకుగాను వైజాగు ప్రభుత్వమువారు పూర్తి టాక్సును వసూలు చేస్తున్నారు. అది అన్యాయము. న్యాయం కూడాను. వైజాగు రాష్ట్రప్రభుత్వమువారికి పరిహారంచ్చి ఈ ముప్పయి వైళ్ళరోడ్డు ఆంధ్ర ప్రభుత్వము తీసికొనుటవలనా, మా ఉపాయమో చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఈ అంతరాష్ట్రీయ రవాణా సౌకర్యాలు కలిగిస్తే, రాష్ట్రములో లారీల సంఖ్య రాబోవు 5, 6 సంవత్సరాలలో రెట్టింపు పెరిగి, ప్రభుత్వానికి 60, 70 లక్షల రూపాయలకుపైగా సం. కు రవాణావంన ఆదాయాన్ని చేకూర్చుననుటకు సందేహములేదు.

రోడ్ల పరిస్థితి

ఆంధ్రరాష్ట్రములోని రోడ్లు వైలేజీ చాలాతక్కువ. 100చ. వైళ్లకు 18 లేదా 20 వైళ్ళు నిడివి రోడ్లు వున్నవి. మద్రాసులో 100కి 25 వైళ్ళు రోడ్లనిడివి వున్నవి. రోడ్లవైలేజీ తక్కువగ వుండుటవలనే బస్సులు, లారీలు (ట్రాన్సుపోర్టు సర్వీసులు మద్రాసు, మహారాష్ట్ర, పంజాబు, పశ్చిమబెంగాలుకన్న చాలాతక్కువ.

ఈ రాష్ట్రములో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాల్వలద్వారా 25, 30 లక్షల టన్నుల ధాన్యము పండుతుంది. సీలేరు మిగులు పదిలక్షల టన్నుల ధాన్యాన్ని లోటు ప్రాంతాలకు రవాణా చెయ్యవలసి వస్తుంది. రైల్వేలైన్లు సరిపోవనిదేలేదు. రోడ్లు అయినను ప్రభుత్వమువారు వెంటనే నిర్మాణము చెయ్యవలెను. రోడ్డు ట్రాన్సుపోర్టు సర్వీసులవలని వచ్చేటాక్సులూ, బెటర్‌మెంటు టాక్సులు వసూళ్ళు (ఆయా డిపార్టుమెంటుల నిర్వహణ ఖర్చులపాను) మిగుల సొమ్మును ఫక్తు రోడ్లు నిర్మాణమునకే అయిదు సంవత్సరములపాటు ఖర్చుచేసినచో, రాష్ట్రములోని అన్ని గ్రామములకు నువిశాలమైన రోడ్లు యేర్పడగలవు. డాక్టర్ లోకనాథన్ కమిటీవారుకూడా రాష్ట్రములో రోడ్ల అభివృద్ధి ఎంతైనా అవసరం అని వారి రిపోర్టులో చెప్పినారు. పంచాయితీ సమితులూ, జిల్లా పరిషత్తులు ఈ రోడ్ల నిర్మాణపు బృహత్ ప్రణాళికకు ఎంతైనా తోడ్పడగలవు. జర్మనీలోని ఆటోబాన్‌వలె, అమెరికాలో యక్సుప్రెస్ వేస్‌వలె, శ్రీకాకుళం నుంచి అనంతపురంవరకు ఒక సువిశాలమైన రోడ్డు అయినా ప్రభుత్వము నిర్మించాలని కోరుచున్నాను. పంచాయితీసమితులనుంచి ప్రతిదినమూ అపరేట్‌చేసే బస్సులకు గీటు కి॥ మూడునెలకు 60 రూపాయలూ, ఎ పైవాటికి రు. 67—50 న. పైన నిర్ణయించుచున్నారు. (2) ఈ మోటారుటాక్సు సింగిల్ పాయింటు అగుటవలని, మూడు లక్షల అద్దాన్ను చేయుటకు 3 లేక 3½ వేల రూపాయల మొత్తం అవుతుంది కాబట్టి, మూడు లక్షల బదులుగ ప్రతిలోనూ అద్దాన్నుగా 15వ తేదీలోగ టాక్సులు తెల్లించేవర్తాలు చేయూలి (3) స్టేరు బస్సులు టాక్సు చెల్లించినరూటు బస్సుల స్థానములో మాత్రమే తిరుగునను గావున నాటికి టాక్సు ఎగవోయింపులు, వీటికి యాక్టులు మార్చవలసిన అవసరంలేదు. హైదరాబాదులో జరిగిన సంప్రదింపులలో మంత్రివారి అనుభవాలను చూపిరి. ఇంతవరకు ఏ నిర్ణయమూ జరుగలేదు కావున మరల మనవి చేసుకేనుచున్నాను.

మన రాష్ట్రములో ప్రత్యక్ష పన్నులద్వారా కేంద్ర రాష్ట్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వములకు బస్సు 1కి రు 23, 24 వేల రూపాయలూ, లారీ 1కి రూ. 3000—లు పన్నులక్రింద సంవత్సరమునకు వెల్లించుచున్నారు. రాబోవు బడ్జెట్టులో ఇంకనూ ఎక్కువపన్నులు ఈ ట్రాన్సుపోర్టు సర్వీసులమీద వేయవద్దు అని ప్రభుత్వమును కోరుచున్నాను.

బస్సు సర్వీసులు

భారత దేశములోని రాష్ట్రాలు అన్నింటి కంటేనూ చారిత్రక విషయాలలో అగ్రస్థానము ఆంధ్రకే. భూదాన యజ్ఞమునకు మన రాష్ట్రమే నాంది. ఇది గర్వించవలసిన విషయము. మన బస్సులు జాతీయ ప్రణాళిక 1932 సంవత్సరంలో. ఇప్పుడు ఇది మూడో ప్రణాళిక ప్రారంభకన్న. మిలిటరీ సర్వీసులలో అత్యున్నత పదవిలో అనుభవం సంపాదించిన గ్రా. కటారిగారి హస్తగతము అయింది. వారు ఏమిచేసినా మాకు సంతోషమే. రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషనువారు చిన్నచిన్న బస్సుల అపరేటర్లను, పొట్టివి గుగ నడపబడే సర్వీసులను నిర్మూలించుటకు బదులు, వారి అందరి సర్వీసుల సహకారములో, హైదరాబాదు— తిరుపతి, హైదరాబాద్—మద్రాసు, హైదరాబాద్—వైజాగూరు, బెంగుళూరు, హైదరాబాదు, అనంతపురం హైదరాబాదు—కడప, దూరపు రూటుమీద యక్సుప్రెస్ డీలక్సు బస్సులు నడిపితే కార్పొరేషన్‌కు ఎక్కువ లాభమును చేకూర్చగలుగుదురు అని సవినయముగ కార్పొరేషనువారికీ ప్రభుత్వమువారికీ విన్నవించుకొంటున్నాము. ఈ పరిస్థితులలో అనుభవము గల ట్రాన్సుపోర్టు అపరేటర్లు వారి స్థానిక సర్వీసుల ద్వారా కార్పొరేషనుకు లాభములు సంపాదించి పెట్టెదరు. వారి పూర్తి సహకారములో కార్పొరేషనువారికి ఉండగలదని ఆశించుచున్నాను. వేలాది బస్సులు వేంకు వేలు కార్మికులనూ, ఒకేసంస్థ మేనేజిమెంటు చేయుటం సులభసాధ్యముకాదు. దీనివలన లాభములకంటే నష్టములే ఎక్కువ ఉండగలవచ్చును. రెండు మూడు జిల్లాలకు ఒక్కొక్క కో—ఆపరేటివ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషనును ఏర్పాటుచేసి, పన్ను రవాణా వికేంద్రీకరణ చేసినచో, ఎడ్మిన్‌స్ట్రేటివ్ సౌకర్యాలూ, సర్వీసుల సామ్యవమూ కలిగి రాష్ట్ర ప్రభుత్వములకు ఎక్కువ లాభములు కలుగును. అర్థ్య ప్రాయమైన కో—ఆపరేటివ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్లు మన ఆంధ్ర రాష్ట్రములో ఏర్పాటును ప్రభుత్వమువారు చేయవలెను. ఈ సందర్భములో కేంద్ర ప్రభుత్వము రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ చట్టం సవరణలు తెచ్చుటకు వెంటనే సంకల్పించినది. సువిశాలమైన ఆంధ్రప్రదేశ్‌లో కాలుగుకోట్ల ప్రజా సామాన్యమునకు అర్థ్యప్రాయమైన రోడ్డు రవాణా సౌకర్యాలు కొనకుండా సుదూరంగా పోవుట మంచిదని సూచించుచున్నాను. పన్నులు హెచ్చించుటే ప్రభుత్వోద్దేశములూ కావు. కంట్రోళ్లవల్ల వ్యాపారులకు నష్టమేగాదు. తగినంత లాభము ఏర్పాటు చేసియే నిబంధనలు ఏర్పాటు చేయబడును. రైతులకు 300 పర్సంటు పన్నులు హెచ్చించబడినవి. వీరంకు, ధనవంతులకువున్న భారతమము తగ్గించుటవ ముఖ్యమని గమనింపవలెన

రైలు పన్నులు లేకుండా ఇంకా లారీలు నడుస్తున్నట్లు తెలియుచున్నది. దానివల్ల పనులు తప్పించుకొనజూచుచున్నారు. పన్నులు వసూలు చేసి, ప్రజల మేలుకే వినియోగింపబడుచున్నదనుట తెలుసుకోవలెను. పన్నులు సరిగా చెల్లించుచుట్లు మీ సంఘము సహకరించగోరుచున్నాను. మీ కష్ట సుఖములు తెలుసుకొనుటకు నా కీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు."

తర్వాత లధ్యక్షుడు శ్రీ గురుమూర్తిగారు సంజీవరెడ్డి నాయకత్వమున రాష్ట్ర పరిపాలన సౌష్ఠవముగా ప్రజారంజకముగా జరుగగలదనియు, వారి నాయకత్వముపై విశ్వాసముంచి సహకరించవలసినదిగా కోరిరి. రవాణా వ్యవస్థపైనే ఏ ప్రాంతమునగాని, పారిశ్రామిక, వ్యవసాయ రంగములలోను, అద్వారా అర్థికముగా అభివృద్ధి చెందగలదనిరి.

బస్సు సర్వీసులలో లాభాలు

పురపాలక సంఘం జూబ్లీ హాలులో జరిగిన ఈ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు:—

"మోటారు రవాణా వ్యాపారములో పోటీ వల్లను అధిక సబ్సిడీవల్లను నష్టము వచ్చుచున్నదనుట నమ్మజాలను. మిగతా వ్యాపారములకంటె ఇందులో హెచ్చు లాభము వచ్చుచున్నదనుటకు యజమానులు చేయు ఆడంబరమునకు ఖర్చులే నిదర్శనము. యజమానులుపదులు నూర్లు లెక్క లేకుండా ఖర్చుపెట్టుచుందురు. నీ నూర్వాడీపద్దులో అప్పుచేసి ఒక బసు లారీనో కొని, తంటాలుపడి రూటుసంపాదించుకుంటే అనతికాలంలోనే వారు హెచ్చుగా లాభము పొందగలుగుచున్నారు. ఇదికాదనలేము. సామాన్య పౌరులకూ, ధనవంతులకూ తారతమ్య మత్యధికముగానుండుటచే దానిని తగ్గించుటకు సామ్యవాద పద్ధతే తగిన మార్గమని ఒక సూత్రం అంగీకరింపబడినది. ఆ ప్రకారం బస్సుల జాతీయము చేయుటకు ఉపక్రమింపబడినది. ఆంధ్రరాష్ట్ర మేర్పడకముందే తెలంగాణాలో. బస్సులు ప్రభుత్వమునే నడుపబడుచున్నవి. ఆంధ్రజిల్లా లన్నింటిలోను రవాణా ఒకేతూర్లి జాతీయము చేయుటకు ద్రవ్యము చాలదు. ఒక్కొక్క జిల్లాకేసుమారు రెండు కోట్లు కావలసి వచ్చును. అందుచేత ఒకటి రెండు జిల్లాలు తీసుకొనబడుచున్నవి. 4 ఏండ్లలో అన్ని జిల్లాలలోను జాతీయ మొనర్చుటకు మొదట సంకల్పించితిమిగాని, గోదావరి కృష్ణలపైన బ్రిడ్జిలు ఇంకా కాలేదు. ప్రభుత్వాదాయం కూడ చాలదు కాన ఆరేడు సంవత్సరాలలోనైనా పూర్తి కాగలదని విశ్వసించుచున్నాను. మొదట నిజయవాడలో ప్రారంభించినపుడు ఆందోళన హెచ్చుగ నుండెను. తర్వాత హైదరాబాదులో రవాణాచూచి కొంత తగ్గిపోయెను. ఈసారి కర్నూలుజిల్లా రవాణా జాతీయ మొనర్చబడును. కారణం ప్రక్కనున్న గుంటూరు, మహబూబ్‌నగర్ జిల్లాలలో అప్పుడే జాతీయమైనది. కర్నూలు, రాయలసీమకు దారి. కాబట్టి సహకారి దాని నేరుకొంటిమి. అంతేకాని, ఎవరికో సహాయపడవలెనను వ్యక్తిగత పక్షపాతము వల్లగాదు.

రోడ్ల అభివృద్ధి అవసరమేకాని, పరిమితమైన ప్రభుత్వాదాయములో ఏది ముందు, ఏది వెనుక అభివృద్ధి చేయవలెనని యోచించి ఎద్య విద్యుత్తు, వ్యవసాయరంగాలకు ప్రాధాన్య మివ్వబడెను. అందువల్ల రోడ్లకు 5 కోట్లు మాత్రము కేటాయింపబడెను. దీనితో పీలైనన్ని సదుపాయములు చేయబడెను.

పన్నులు, సర్‌ఛార్జీలుకట్టకుండా కోర్టులకువెళ్ళి లాభంలేదు. అందువల్ల కాంపౌండేగాని, తర్వాత అంతయూ ఒకేసారి వసూలు చేయవలసి వచ్చును. అదివాల భారమగును. వసూలు చేయుటకు ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవలసి వచ్చును. కాని సాస్సి పెట్టకుండ ఉండవలెనని కంతల మేరకు చెల్లించుటకు ఏర్పాటు చేయబడినది. తగాదాలు పెంచుకొనకుండా సుసరసంగా పోవుట మంచిదని సూచించుచున్నాను. పన్నులు హెచ్చించుటే ప్రభుత్వోద్దేశములూ కావు. తగినంత లాభము ఏర్పాటు చేసియే నిబంధనలు ఏర్పాటు చేయబడును. రైతులకు 300 పర్సంటు పన్నులు హెచ్చించబడినవి. వీరంకు, ధనవంతులకువున్న భారతమము తగ్గించుటవ ముఖ్యమని గమనింపవలెన

రైలు పన్నులు లేకుండా ఇంకా లారీలు నడుస్తున్నట్లు తెలియుచున్నది. దానివల్ల పనులు తప్పించుకొనజూచుచున్నారు. పన్నులు వసూలు చేసి, ప్రజల మేలుకే వినియోగింపబడుచున్నదనుట తెలుసుకోవలెను. పన్నులు సరిగా చెల్లించుచుట్లు మీ సంఘము సహకరించగోరుచున్నాను. మీ కష్ట సుఖములు తెలుసుకొనుటకు నా కీ అవకాశమిచ్చినందుకు ధన్యవాదములు."

తర్వాత లధ్యక్షుడు శ్రీ గురుమూర్తిగారు సంజీవరెడ్డి నాయకత్వమున రాష్ట్ర పరిపాలన సౌష్ఠవముగా ప్రజారంజకముగా జరుగగలదనియు, వారి నాయకత్వముపై విశ్వాసముంచి సహకరించవలసినదిగా కోరిరి. రవాణా వ్యవస్థపైనే ఏ ప్రాంతమునగాని, పారిశ్రామిక, వ్యవసాయ రంగములలోను, అద్వారా అర్థికముగా అభివృద్ధి చెందగలదనిరి.

జిల్లా బస్సు యజమానుల సంఘాధ్యక్షులు శ్రీపి.వి. చౌదరి ఎం. ఎల్. ఏ. గారు మంత్రులకును ప్రతినిధులకునువందన సమర్పణ చేసిరి.

ముఖ్యమంత్రి ఇక్కడనుంచి వెంటనే హైదరాబాదు వెళ్లిరి. ప్రతినిధులు శ్రీ గురుమూర్తిగారి సమక్షమున వారి కష్ట సుఖములు చర్చించుకొనిరి.

ఆయుధ ఫ్యాక్టరీలలో విశేషంగా ఉత్పత్తి

జూన్ నాటికి గరిష్ఠస్థాయి

(ఢిల్లీ, ఫిబ్రవరి 23:)

ప్రస్తుత అసాధారణ పరిస్థితిలో మందుగుండు సామాగ్రి తదితర సైనిక సప్లయిల ఉత్పత్తి వెనుకటికంటె యిప్పుడు ఎన్నో రెట్లు అభివృద్ధి చెందింది. దేశంలోని ఆయుధకర్మాగారాలు 1963 జూన్ నాటికి గరిష్ఠ ఉత్పాదనశక్తిని సాధించగలవని భావిస్తున్నారు.

భద్రతా కారణాల బాలంగా ఈ అదనపు ధోరణి వివరాలను ప్రకటించే విల్లేన్నప్పటికి 1941 లో—రెండవ ప్రపంచయుద్ధం చెలరేగటానికి రెండు సంవత్సరాల ముందు—బ్రిటన్ ఉత్పత్తిచేసిన ఆయుధసామగ్రిలో సరిసమానంగా మనమీనాడు ఉత్పత్తి చేస్తున్నామంటే అది చాలా సంతోషకరమైన విషయము.

రక్షణ సామాగ్రి ఉత్పత్తిలో మా యూనిటుపాకుల దగ్గరనుంచి బహు క్లిష్టమైన టెలీ కమ్యూనికేషన్ సామాగ్రివరకు అనేక రకాల వస్తుసామాగ్రి చేరి ఉంది. టాంకులపై కాల్పులు జరిపే తుపాకుల విషయంలో ప్రస్తుత అసాధారణ పరిస్థితికి పూర్వపు ఉత్పత్తికంటె పదిరెట్లు అధికంగా మనమీనాడు ఉత్పత్తి చేస్తున్నాము. ఇంకా కీటుయంత్రాలు (ఆటోమాటిక్) తదితర రకాల తుపాకులు గూడా దాదాపు యిదే లెక్కన ఉత్పత్తి అవుతున్నాయి.

ప్రత్యేక టెలి కమ్యూనికేషన్ సామాగ్రికి కావలసిన పనిముట్లను తయారుచేయటంలో మన పథకాలు చాలా పురోభివృద్ధి దశలో ఉన్నాయి. విద్యుదయస్కాంత తరంగాలప్రక్రియలో (మైక్రోవేవ్) కూడిన సామగ్రితయారీకి ఫ్యాక్టరీలు నిర్మాణ పథకాలు సిద్ధంగా ఉన్నాయి. అత్యున్నతమైన ఎర్వతశ్రేణులపీద ఉపయోగించే ఫీల్ వర్డ్ టెలికమ్యూనికేషన్ సామాగ్రిగూడా తయారవుతున్నది. ఈ సామాగ్రి మనకు లేదనుట సరికాదు. వాయుపీడనము, ఉష్ణోగ్రత అతి తక్కువగా ఉండే పర్వత వాతావరణంలో ఈ యంత్రాలకి విద్యుత్తును సప్లయిచేసే భాగాలు పనిచేయవు. కాబట్టి అలాంటి ఉన్నత ప్రదేశాల వాతావరణానికి అనుగుణంగా బ్యాటరీలను చార్జిచేసే ఈ యంత్రాలను యిప్పుడు తయారుచేస్తున్నారు.

సరిహద్దు ప్రాంతాల్లోని మన సైన్యానికు అధునిక ఆయుధసామాగ్రి బాగా అవసరమని చాలమంది చెబుతున్నారు. ఈ ఆధునిక సామాగ్రి అంటే ట్రాన్సిస్టర్ ప్రక్రియలో గూడిన సామాగ్రి అని అర్థంకాదు. భాగా భారీగాను దూరంగానూ ఉండే కొన్ని రకాల ప్రాచీన ఆయుధసామాగ్రి, అంతక్లిష్టమైనదికాదనీ, వాటిని సులభంగా ఉపయోగించవచ్చునని కొందరు సూచిస్తున్నారు. భారత దేశంలాంటి దేశంలో ట్రాన్సిస్టరీ కరణ మంచిదికాదు. భారీత్తున సామాగ్రి ఉత్పత్తి అయ్యే అమెరికాలో ఒకవేళ ఒక పనిముట్టు పడిపోతే దానిని అవతల గిరవాటు వేయవచ్చు. కాని మనదేశంలో పరిస్థితి అట్లాకాదు. ట్రాన్సిస్టరీకరణవల్ల యీ సామాగ్రి నిర్వహణ, మరమ్మతులు చాలా క్లిష్టమైన పనిగా తయారవుతుంది.

భారత్ ఎలెక్ట్రానిక్స్‌లో 200 రకాల సామాగ్రి ఉత్పత్తి

రక్షణశాఖ ఆజమాయిషీలోని భారత్ ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ అద్భుతమైన పని చేస్తున్నది. అక్కడ 200 రకాల సామాగ్రి ఉత్పత్తి అవుతున్నది. ముఖ్యంగా అందులో పనిచేసే పనివారి ఉత్సాహమే యీ ఫ్యాక్టరీ, అధికంగా ఉత్పత్తి సాధించగలగటానికి కారణము. జాతీయరక్షణకృషిలో ప్రధానభూమిక నిర్వహిస్తున్నామని అందులో ప్రతి ఒక్కరూ భావిస్తున్నారు. పనివారు తమ నైపుణ్యాన్ని కోల్పోవటానికి అవకాశంలేకుండా, ఆయుధ ఫ్యాక్టరీలో పనివారిని తగ్గించుకుండా ఉండటం విచేషమైన విధానము. దానివల్ల యిప్పుడు ఎంతో లాభిస్తున్నది.

తెనాలిలో స్త్రీల కళాశాల

కాన్వెంట్ వారి సంకల్పం: విద్యామంత్రి హర్షం

గుంటూరు, ఫిబ్రవరి 23 ఇటీవల సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ట్రయినింగ్ స్కూలు విద్యార్థినుల సభలో ప్రసంగిస్తూ, తెనాలిలో కాన్వెంట్‌వారు ఒక స్త్రీలకళాశాలను నెలకొల్ప సంకల్పించినందుకు విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తమ సంతోషాన్ని ప్రకటించారు.

ఈడు వస్తున్న, ముఖ్యంగా 13-17 ఏండ్ల వయస్సుగల బాల బాలికలు కలిసి ఒక విద్యాలయంలో చదవడం పనికిరాదని, కావాలంటే పోస్టుగ్రాడ్యుయేట్ స్థాయిలో కలిసి చదువుకున్నా ఫరవాలేదని, ఎందువల్లనంటే ఇప్పటికి వారికి విచక్షణా జ్ఞానం కలిగి, చేసే పనులను తమ బాధ్యతలను గుర్తెరుగ గలరని విద్యామంత్రి శ్రీ పి. వి. జి రాజు అన్నారు. సదర్ స్టాన్లీస్ స్వాగతవచనాలు పలికారు. సిస్టర్ అన్నామేరా వందనసమర్పణ చేశారు.

(స్వ. వి.)

"నేను అన్నిరకాల మిఠాయిలను వాడిచూచాను
న్యూట్రిన్ అన్నిటికన్న ఎంతో ఉత్తమమైనది"

అంటున్నది సావిత్రి గణేశ్
"పాపపరిహారం" చిత్రంలోని లండాంతార

నేను రకరకాలను పోల్చిచూచి, అందులో ఏది ఉత్తమమైనదో నిశ్చయించుకొంటాను. న్యూట్రిన్ మిఠాయిలోని సుగుణాన్ని పీలరుచిచూడవచ్చు. ఏమి ఎగెస్టబుల్! ఎన్నెన్ని రకములు! ప్రతిసారి నేను న్యూట్రిన్‌నే లీసుకుంటాను.



నాణ్యతనెఱిగి న్యూట్రిన్ కొనండి

న్యూట్రిన్ రసాయనశాల కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్, చిత్తూరు, ఆం.ప్ర.

ఫోటో: బుద్ధా పిక్చర్స్‌వారి సౌజన్యం—ఎ వి.మణి.

పసుచిగుళ్ల బాధలు మరియు దంతక్షయం సందర్భాలలో
ఆశ్చర్యకరమైన ఫలితాలు

అయాచితమైన జాబులు* ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క దంత చికిత్సా విలువను ఋజువు పరచుచున్నవి

అనేక టూత్‌పేస్టులను వాడిచూచిన తరువాత, నా 50 వ. ఏట, ఫోర్‌హన్స్ ఆశ్చర్యకమైనదిగా గ్రహించాను. గత 20 ఏళ్లనుంచీ దానిని వాడుచున్నాను. చాలామంది పరిచయులు లభించినవి. నా 72 వ. ఏట, పరిపక్వంగా వున్న, ఆరోగ్యవంతమైన నా పళ్ల సహజ స్థితికి కారణం ఫోర్‌హన్స్ మహిమయే.

జి.ఎస్., మద్రాస్.

నేను మీ ఫోర్‌హన్స్‌ను 20 ఏళ్లకు మించి వాడుచున్నాను. దాని పరిచయమేమనగా, నేటికి నా వయస్సు 65 ఏళ్ల 5 మాసములు అయినా ఇప్పటికీ నా 32 పళ్లున్నూ ఆరోగ్యవంతంగా దాగున్నవి. ఈ రోజు వరకూ ఏ పళ్ల బాధయూ ఎరుగను.

డి.ఎస్.డి అస్సామ్.

నాకు ఫోర్‌హన్స్ కలిగించిన మహోపకారమును తాముస్వయంగా చూచినప్పటి నుంచీ మా కుటుంబంలో అందరూ ఇప్పుడు ఫోర్‌హన్స్ నే వాడుచున్నారు. అంతకు ముందు నేను పళ్ల నొప్పులు, పసుచిగుళ్ల బాధలు నర్వదా అనుభవించుచుండే వాడను. ఇప్పుడు నా పళ్లు గట్టిగాను తెల్లగాను వున్నవి. నా పసుచిగుళ్లు ఆరోగ్యవంతంగా వున్నవి. ఫోర్‌హన్స్‌కు కృతజ్ఞతాభివందనములు. కొన్ని ఏళ్ల నుంచీ పసుపు కుళుపుడు లేవు. కృతజ్ఞతలు! నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కంటేనైనా తలంచను.

జి.ఎస్. రిట్లీ

* ఈ యోగ్యతా పత్రములను బ్రాంచి మేనేజర్ అండ్ కం., లిమిటెడ్‌వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

ఒక దంత వైద్యునిచేత తయారు చేయబడిన టూత్‌పేస్టు

— సంపూర్ణ సమ్మేళనం కోసం.
ఫోర్‌హన్స్ ద్విగుణ చర్యగల టూత్ బ్రష్ వాడండి
మీ పసుపు చిగుళ్లను మెల్లగా రోపే టూత్ బ్రష్ ఇది ఒక్కటే
— మీ పళ్లను శుభ్రపరచును కూడా.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad
Phone: Madras 22244 & 21747 Hyderabad 5703.